



Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్


IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 258 | సోమవారం 09 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## గల్ఫ్ దేశాలపై
# ఇరాన్ భీకర దాడులు...

- కువైట్, సౌదీలలో ఉద్రిక్తత
- కువైట్ ఎయిర్‌పోర్ట్ ఇంధన ట్యాంకులే లక్ష్యంగా ఇరాన్ డ్రోన్ దాడులు
- సౌదీలోని రియాద్, ఎయిర్ బేస్‌లపైకి దూసుకొచ్చిన క్షిపణులు
- యుద్ధం మొదలైనప్పటి నుంచి 1300కు పైగా డ్రోన్లను ప్రయోగించిన ఇరాన్
- యూఏఈ గగనతలంలో కూల్చివేతలు.. దుబాయ్ విమానాశ్రయం కాసేపు మూసివేత
- దాడులు ఆపేది లేదని స్పష్టం చేసిన ఇరాన్ జ్యుడీషియరీ చీఫ్

**కువైట్- సూర్య వాస్తవం:**

గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. ఆదివారంతో ఈ ప్రాంతీయ

- మిగతా 2లో..

## నేటి నుంచి రెండో విడత
# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చ
- విప్ జారీ చేసిన అధికార, ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం:**

నేటి నుంచి (సోమవారం) నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు హాట్ హాట్ గా కొనసాగనున్నాయి. ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్న ఈ సమావేశాలు పండుగలు, సెల వుల కారణంగా కేవలం 17 రోజులు మాత్రమే నిర్వహించే అవకాశం ఉంది. ఎజెండాలోని మొదటి అంశంగా లోకసభ స్పీకర్‌పై ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం సహా కీలక అంశాలపై చర్చలు జరగను



న్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎంపీలందరూ సభా కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశిస్తూ బీజేపీ మూడు లైన్ల విప్ జారీ చేసింది. అలాగే ప్రతిపక్ష కాంగ్రెస్ సైతం 11వ తేదీ వరకు

- మిగతా 2లో..

# మహిళలకు గుర్తింపు కరువు

- దేశంలో ఇంకా వివక్ష కొనసాగుతోంది.
- అతివల నైపుణ్యాలను గుర్తించండి
- త్వరలో కాలేజీ అమ్మాయిలకు ఈవీ స్కూటీలు
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలపై త్వరలో శుభవార్త
- మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ
- దానికి రాజకీయ రంగు పులిమి సానుభూతి పొందుతున్న ప్రతిపక్షాలు
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ - సూర్య వాస్తవం:**

మనదేశంలోని మహిళలకు, వారి శ్రమకు గుర్తింపు కరువైందని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై ఇంకా వివక్ష కొనసాగటం శోచనీయమని అన్నారు. అమెరికాలోనూ వివక్ష ఉందనీ, అయితే అక్కడ కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. మన దేశంలో కూడా అదే రకమైన గుర్తింపును మహిళలు కోరుకుంటున్నారని చెప్పారు. మహిళా జర్నలిస్టులు చెడును నియంత్రించడంలో తగిన పాత్ర పోషిస్తారనీ, సమాజం వారిని విశ్వసిస్తుందని తెలిపారు. ప్రపంచ చరిత్రను ఒకసారి పరిశీలిస్తే... మహిళలు ఆర్థికంగా ఎదిగి న దేశాలే అభివృద్ధి సాధించాయని చెప్పారు. కానీ ఇండియాలో అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం తరపున ఒక వ్యవస్థగా మహిళలకు సమున్నత

- మిగతా 2లో..

## మహిళాభివృద్ధి కోసం
# స్వయం' బ్రాండ్...

- నేనే అంబాసిడర్‌గా ఉంటా: సీఎం చంద్రబాబు
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రకటన
- డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ




**అమరావతి- సూర్య వాస్తవం:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వ హించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసం గించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని, ప్రేమ, త్యాగం, కష్టానికి వారు ప్రతిరూపమని కొనియాడారు. తెలుగింటి ఆడబిడ్డలకు, దేశంలోని మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సీఎంగానే కాకుండా ఒక అన్నగా, తండ్రిగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు తీసుకురావడానికి

- మిగతా 2లో..

## నారీశక్తి వట్టిమాటే...

- మోదీ, చంద్రబాబుపై షర్మిల ఫైర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను మోసం చేశాయన్న షర్మిల
- సూపర్ సిక్స్ హామీలతో చంద్రబాబు నయవంచనకు పాల్పడ్డారని ఆరోపణ
- మహాశక్తి, తల్లికి వందనం పథకాలతో లక్షల మందికి అన్యాయం జరిగిందని విమర్శ
- దేశంలో మహిళలకు భద్రత కరువైందంటూ కేంద్ర ప్రభుత్వంపై ఫైర్



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఆకాశంలో సగం కాదు...
# నింగీ నేలా మీరే

- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్
- ఎన్టీఆర్ ఆస్తిహక్కు కల్పిస్తే చంద్రబాబు పొదుపు సంఘాలు తెచ్చారని వెల్లడి
- పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చాగంటి కోటేశ్వరరావు నియామకం
- ఆడపిల్లలా ఏడవొద్దు.. గాజులు తొడుక్కోలేదు వంటి మాటలు మాట్లాడటం తప్పే
- సినిమాల్లో మహిళలను కించపరిచేలా ఉంటే ఊరుకోనని హెచ్చరిక



**అమరావతి- సూర్య వాస్తవం:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా మహిళల త్యాగాలను, శక్తిని కొన్నిడుతూ ఓ ఆసక్తికరమైన సందేశాన్ని విడుదల చేశారు. "అమ్మా.. నీవు ఆకాశంలో సగం కాదమ్మా.. నింగీ నేలా నీవే. ఈ సృష్టి మీది.. మా జన్మ మీది" అంటూ మహిళల ప్రాధాన్యతను లోకేశ్ గొప్పగా వర్ణించారు. అమ్మ, భార్య, సోదరి, కుమార్తె, పిన్ని, మరదలు ఇలా ప్రతి రూపంలోనూ మనల్ని కంటికి రెప్పలా కాపాడే మాతృమూర్తులందరికీ వందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా తన కుటుంబం, పార్టీ మహిళల కోసం చేసిన కృషిని లోకేశ్ గుర్తుచేశారు. మహిళలను గౌరవించాలనే నైతిక విలువలను తన తల్లి చిన్నప్పుడే నేర్పించారని, దివంగత ఎన్టీఆర్ ఆడపడుచులకు ఆస్తిహక్కు కల్పిస్తే.. తన తండ్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు

- మిగతా 2లో..




## రాష్ట్రపతి ఆవేదన
# నన్ను కలచివేసింది

- డార్జిలింగ్ సంతాల్ సదస్సు నిర్వహణ తీరుపై పవన్ కల్యాణ్ స్పందన
- రాష్ట్రపతి ఆవేదన భరిత వ్యాఖ్యలు తనను బాధించాయన్న డిప్యూటీ సీఎం
- సొంత సదస్సుకే సంతాల్ ప్రజలు రాలేకపోవడం దురదృష్టకరం
- రాష్ట్రపతి పర్యటనను హుందాగా నిర్వహించడంలో అధికార యంత్రాంగం విఫలం

**అమరావతి- సూర్య వాస్తవం:**

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన 'అంతర్జాతీయ సంతాల్ సదస్సు' నిర్వహణ తీరు, అక్కడ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎదురైన పరిణామాలపై ఆంధ్రప్రదేశ్

- మిగతా 2లో..

# గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు...

(మొదటిపేజీ తరువాయి)

యుద్ధం రెండో వారంలోకి అడుగుపెట్టింది. కువైట్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ మరోసారి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకున్నాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఇంధన ట్యాంకులే లక్ష్యంగా శత్రు డ్రోన్లు చొరబడ్డాయని ఆ దేశ సైన్యం వెల్లడించింది. వీటిని అడ్డుకునే క్రమంలో పడిన శకలాల వల్ల కొన్ని పౌర నివాసాలకు నష్టం వాటిల్లింది. ముందుజాగ్రత్త చర్యగా కువైట్ నేషనల్ ఆయిల్ కంపెనీ ముడి చమురు ఉత్పత్తిని తగ్గించింది. ఇక సౌదీ అరేబియాలో రాజధాని రియాద్‌లోని దౌత్య కార్యాలయాలు, అమెరికా బలగాలున్న 'ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్' లక్ష్యంగా వచ్చిన 15 డ్రోన్లు, 3 బాలిస్టిక్ క్షిపణులను గాల్లోనే ధ్వంసం చేసినట్లు సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఖతార్‌పై ప్రయోగించిన 12 క్షిపణులను కూడా విజయవంతంగా అడ్డుకున్నారు. శనివారం దుబాయ్ విమానాశ్రయం పరిసరాల్లో గుర్తుతెలియని వస్తువును కూల్చివేయడంతో, విమానాశ్రయాన్ని కాసేపు మూసివేశారు. ఆకాశంలో జరిగిన ఈ ఇంటర్‌సెప్షన్ వల్ల రాలిన శకలాలు తగిలి ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించాడు. ఈ పరిణామాలపై యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ స్పందిస్తూ.. "ప్రస్తుతం ఎమిరేట్స్ యుద్ధంలో ఉంది, దీని నుంచి మనం మరింత బలంగా బయటపడతాం" అని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 221 బాలిస్టిక్ క్షిపణులు, 1300కు పైగా డ్రోన్లను గుర్తించినట్లు యూఏఈ రక్షణ శాఖ తెలిపింది. ఇకపై దాడులు చేయబోమని ఇరాన్ అధ్యక్షుడు గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పినప్పటికీ, ఆ దేశ జ్యుడీషియరీ చీఫ్ మాత్రం శత్రువుల స్థావరాలపై దాడులు కొనసాగుతాయని హెచ్చరించడం గమనార్హం. గల్ఫ్ దేశాలకు అమెరికా మిత్రదేశం కావడం, అక్కడ అమెరికా సైనిక స్థావరాలు ఉండటంతో యూఏఈపై ఇరాన్ ఎక్కువగా గురిపెట్టినట్లు తెలుస్తోంది.

# మహిళాభివృద్ధి కోసం స్వయం' బ్రాండ్...

(మొదటిపేజీ తరువాయి)

తన సర్వశక్తులూ ఒడ్డుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, దానివల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ఆలోచన అని పునరుద్ఘాటించారు. మహిళలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు. "మా ఆడబిడ్డలు తయారుచేసే వస్తువులకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించాం. ఈ బ్రాండ్‌కు నేనే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. నాణ్యత, ప్యాకేజింగ్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 84 లక్షల మందికి పైగా డ్వాక్రా సభ్యులున్నారు. వారందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం" అని వివరించారు. ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారని, రాబోయే ఏడాదిలో మరో 5 లక్షల మందిని చేర్చి మొత్తం 6 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు తయారు చేసే వస్తువులను వారే వినియోగించుకుంటే దాదాపు మూడున్నర కోట్ల మంది వినియోగదారులు ఏర్పడతారని, ఇది మార్కెటింగ్‌కు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళా ప్రముఖులను ప్రశంసించారు. దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా వినియోగించి కుటుంబాన్ని నడిపే మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని చంద్రబాబు అభివర్ణించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ రాబోతున్నారని తెలపడం సంతోషంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చట్టం చేసిన ఘనత ఆయనదేనని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది, మహిళల కోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది కూడా ఎన్టీఆరే అని గుర్తుచేశారు. తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాలు, కళాశాలల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించానని, ఆ నిర్ణయం వల్లే నేడు ఐటీ వంటి రంగాల్లో మహిళలు పురు షులతో సమానంగా రాణిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతు న్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి రావడానికి మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రత విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది. అలాంటి దుర్మార్గులను కఠినంగా హెచ్చరిస్తున్నా. మీ భద్రతకు చంద్రన్న ఉన్నంతవరకు భయపడాల్సిన అవసరం లేదు," అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రిగా కూడా ఒక మహిళే (అనిత) ఉన్నారని, ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే స్పందిస్తారని గుర్తుచేశారు. ఇదే సమయంలో, రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు 'ఒక బిడ్డ ముద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు వద్దు' అన్నాను. కానీ ఇప్పుడు 'ఒక బిడ్డ వద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు ముద్దు' అని చెబుతున్నాను. రాష్ట్రంలో జననాల రేటు 1.5కి పడిపోయింది. ఇది ప్రమాదకరం. అందుకే పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు అవసరమైతే మూడు పడకగదుల ఇల్లు, అదనపు రేషన్ వంటి ప్రోత్సాహకాలు అందిస్తాం" అని నూతన విధానాన్ని ప్రకటించారు.

**అమరావతి– సూర్య వాస్తవం:**

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహిళల భద్రత, సంక్షేమం విషయంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆమె ఆరోపించారు. ఆకర్షణీయమైన పథకాలతో మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో మహిళలకు ఇచ్చిన మూడు హామీలను విస్మరించి నయవంచనకు పాల్పడిందని షర్మిల విమర్శించారు. 'మహాశక్తి' పథకం కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామని చెప్పి 1.80 లక్షల మందిని, 'తల్లికి వందనం' కింద 20 లక్షల మంది తల్లులను మోసం చేశారని ఆరోపించారు. వడ్డీ లేని రుణాల హామీతో 1.18 లక్షల డ్వాక్రా మహిళలను వంచించారని అన్నారు. ఇంటికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒకటి మాత్రమే ఇచ్చారని, ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచి వంటింటిపై భారం మోపారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంపై కూడా షర్మిల విమర్శలు చేశారు. దేశంలో గంటకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతుంటే 'నారీశక్తి వందన్' ఎక్కడుందని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం మహిళలను కేవలం ఓట్లు వేసే

## నేటి నుంచి రెండో విడత

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

సభకు హాజరు కావాలని ఎంపీలకు ఇప్పటికే విప్ జారీ చేసింది. ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా విప్ జారీ చేశాయి. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం, పశ్చిమాసియా దేశాల్లో దాడులు, ఇతర అంశాలపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు కాంగ్రెస్‌తో పాటు మిగిలిన ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. అయితే... వెస్ట్ బెంగాల్‌లో అంతర్జాతీయ సంతల్ కాన్‌క్లేవ్ విషయంలో రాష్ట్రపతి ముర్ముకు జరిగిన అవమానం, ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతల అర్ధనగ ప్రదర్శన, ఇతర అంశాలపై విపక్షాలు టార్గెట్‌గా ఎన్డీఏ కూటమి వ్యూహాలు అమలు చేయనుంది.

**ఓం బిర్లాకు క్యాబినెట్ మంత్రుల స్థానాన్ని కేటాయించే ఛాన్స్**

స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చకు స్పీకర్ అధ్యక్షత వహించే అవకాశం ఉండదు. డిప్యూటీ స్పీకర్ లేదా ప్రిసైడింగ్ ఆఫీసర్ కమిటీలోని సీనియర్ మోస్ట్ ఎంపీ సభను నడిపిస్తారు. అయితే ప్రస్తుతం కమిటీలో సీనియర్ మోస్ట్‌గా ఉన్న ఎంపీ జగదాంబికా పాల్ చర్చకు అధ్యక్షత వహించవచ్చని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. అయితే లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్ బిర్లా సభకు హాజరు కావచ్చు. ఇందుకోసం ఆయనకు కేబినెట్ మంత్రుల్లోని ఒక సీటును నిర్దేశిస్తారని తెలిపారు.

**గతంలో మూడుసార్లు లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం**

భారత పార్లమెంట్ చరిత్రలో మూడుసార్లు లోక్‌సభ స్పీకర్‌పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని పెట్టినట్టు రికార్డులు చెబుతున్నాయి. 1954లో ఆనాటి తొలి స్పీకర్ బీవీ మావలంకర్‌పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టాయి. అనంతరం 1966లో హుకుం సింగ్, చివరగా 1987 ఏప్రిల్ 17లో అప్పటి స్పీకర్ బలరాం జాఖర్ పై తీర్మానాలు ప్రవేశపెట్టారు. కానీ ఈ మూడు సందర్భాల్లో స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గలేదు. దీంతో వారు స్పీకర్లుగా కొనసాగారు. అయితే, స్పీకర్ ఓం బిర్లా విషయంలోనూ ఇదే కొనసాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకుంటే ప్రస్తుతం లోక్‌సభలో 543 స్థానాలకు గానూ ఎన్డీఏ కూటమికి 335, ఇండియా బ్లాక్ 230 ఎంపిల సంఖ్యాబలంతో ఉన్నాయి. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సీ) ప్రకారం స్పీకర్‌ను తొలగించేందుకు కావాల్సిన సంఖ్యాబలం ఇండియా బ్లాక్ వద్ద లేదనే చెప్పాలి. తాజాగా 2024లో ఆనాటి రాజ్యసభ చైర్మెన్ (ఉపరాష్ట్రపతి) జగదీప్ దన్‌ఖర్‌పై ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టింది. 2024 డిసెంబర్ 10న దన్‌ఖర్ తొలగింపు నోటీసుపై కనీసం 60 మంది ప్రతిపక్ష సభ్యులు సంతకం చేశారు. అయితే, డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ ఈ తీర్మానాన్ని తోసిపుచ్చారు. ఇది చాలా లోపభూయిష్టమైన చర్య అని, ఉప రాష్ట్రపతి ప్రతిష్టను దెబ్బతీసేందుకు రూపొందించిన అనుచిత చర్యగా అన్నారు.

**చర్చలో మా వాదన వినిపిస్తాం... : ప్రతిపక్షాలు**

స్పీకర్‌పై ప్రవేశపెట్టే తీర్మానం వీగిపోయినా, ఈ తీర్మానంపై జరిగే చర్చలో తమ వాదనలు స్పష్టంగా వినిపించాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. ఈ మేరకు ఆదివారం రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశం జరిగింది. అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చలో తమ అభిప్రాయాలను చెప్పాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులపై పార్లమెంట్‌లో పూర్తిస్థాయి స్వల్పకాలిక చర్చ నిర్వహించేందుకు పట్టుబట్టాలని నిర్ణయించారు. కేంద్రం కేవలం ప్రకటన చేస్తే సరిపోదని, దీనిపై లోతైన చర్చ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతానికి పశ్చిమాసియాలోని పలు దేశాల్లో సుమారు ఒక కోటి మంది భారతీయులు పని చేస్తున్నారని, వారి భద్రత, జీవనోపాధిపై ఈ సంక్షోభం ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్రోప్రియేషన్స్ బిల్, ఫైనాన్స్ బిల్ వంటి ముఖ్యమైన శాసన బిల్లులు చర్చించాలని డిమాండ్ చేస్తోంది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితి, ఇండియా-అమెరికా వాణిజ్య ఒప్పందం, రష్యా నుంచి భారత్ కొనుగోలు చేస్తున్న చమురు విషయంలో అమెరికా ఒత్తిడి వంటి కీలకాంశాలు చర్చించేందుకు పట్టుబట్టనున్నట్టు సమాచారం.

# మహిళలకు గుర్తింపు కరువు

(మొదటిపేజీ తరువాయి)

స్థానం కల్పిస్తున్నామని సంతృప్తిని వ్యక్తం చేశారు. మహిళల్లోని నైపుణ్యాలను గుర్తించి, ప్రోత్సహించాలంటూ సంస్థలకు, కంపెనీలకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్ లోని ప్రజా భవన్‌లో సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...మహిళలకు తమ పార్టీ మొదటి నుంచి ఎనలేని గౌరవాన్ని, గుర్తింపును ఇచ్చిందన్నారు. రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్ పదవుల్లో మహిళలను కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అనేక రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా మహిళలకు అవకాశం కల్పించామని, ఏఐసీసీ అధ్యక్షురాలిగా కూడా మహిళలు పని చేశారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వంలో మహిళలకు తగిన గుర్తింపును ఇస్తున్నట్టు చెప్పారు. మంత్రుల నుంచి మొదలుకుని వివిధ శాఖల్లో ప్రత్యేక అధికారులుగా మహిళలనే నియమించామని వివరించారు. ఏసీబీ, విజిలెన్స్ లాంటి ముఖ్య విభాగాలతోపాటు ఎప్పుడూ పురుషులే ఉండే ఎస్‌ఐబీలో ఒక మహిళా అధికారికి అవకాశమిస్తే 700 మంది నక్సలైట్లు లొంగిపోయేలా ఆమె ప్రతిభ చూపించారని ప్రశంసించారు. అవకాశమిస్తే మహిళలు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటారనే దానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని సీఎం వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలోని అక్కచెల్లెండ్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించటంతోపాటు వెయ్యి బస్సులకు వారిని యాజమానులను చేసి కార్పొరేట్ కంపెనీ లతో మహిళలు పోటీ పడేలా ప్రోత్సహిం చామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నా రు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు వారిని యజమానులను చేసినట్టు చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెట్ చేసుకు నేందుకు వీలుగా హైటెక్ సిటీలో వెయ్యి కోట్ల విలువైన మూడున్నర ఎకరాల స్థలంలో 150 స్టాల్స్‌తో మహిళా శక్తి బజార్‌ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయటానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని.. తమ కృషికి అందరూ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని కాలుష్యరహితంగా, జీవనయోగ్య నగరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 2026 డిసెంబర్ నాటికి 2,800 ఆర్టీసీ డీజిల్ బస్సులను పూర్తిగా ఈవీలుగా మార్చబోతున్నట్టు తెలిపారు. రెండు లక్షల ఆటోలను ఈవీ కిందికి తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. కళాశాలలకు వెళ్లే ఆడపిల్లలకు ఈవీ స్కూటీలను త్వరలోనే అందజేయబోతున్నామని వెల్లడించారు.

హైదరాబాద్‌లో ప్రస్తుతమున్న ఎస్టీపీలు సరిపోవడం లేదని సీఎం తెలిపారు. చెత్త ఎత్తివేయడం, మూసీ ప్రక్షాళన, దోమల నియంత్రణ తదితర సమస్యలకు ఎలాంటి కార్యాచరణ అవసరమో చెప్పాలని మేధావులు, జర్నలిస్టులను కోరారు. సబర్మతీ, గంగానదిని ప్రక్షాళన చేసినప్పుడు మూసీ నదిని ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ప్రశ్నించారు. నగరంలోని ఏడెకరాల్లో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌లో 50 శాతానికి పైగా బఫర్ జోన్‌లో ఉందని గుర్తు చేశారు. అయితే అక్కడి కొనుగోలుదారులు బాధితులుగా మారకుండా వారికి ప్రత్యామ్నయ స్థలంతోపాటు భవన నిర్మాణ ఖర్చులు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందని గుర్తుచేశారు. ఈ వాస్తవాన్ని విస్మరించిన ప్రతిపక్షాలు సానుభూతి కోసం రాజకీయాలు చేస్తు న్నాయని విమర్శించారు. ఎన్జీటీ రూల్స్‌ను తాను కూడా మార్చలేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంతో చర్చించకుండా, వారు గతంలో చేయని పనిని.. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేయొద్దనే దురుద్దేశంతో కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు.

**ప్రజా పాలనలో మహిళలకు ప్రాధాన్యత : మంత్రి పొంగులేటి**

కార్యక్రమంలో పాల్గొన్న సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పురుషులకు ఏ మాత్రం తక్కువ కాకుండా అవసరమైతే ఎక్కువగానే మహిళలకు ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను కూడా వారి పేరు మీదనే ఇస్తున్నదని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం మహిళలకు అన్ని రకాలుగా అండగా ఉంటోందని గుర్తు చేశారు. ఇంట్లో అనేక సమస్యలున్నా... మహిళా పాత్రికేయులు వాటన్నింటినీ అధిగమించి రాణిస్తున్నారని అభినందించారు.

**మహిళా పాత్రికేయులకు సన్మానం**

ప్రముఖ వార్తా పత్రికలు, న్యూస్ ఛానళ్లలో పని చేసే సీనియర్ మహిళా పాత్రికేయులను, సీనియర్ సబ్ ఎడిటర్లను ముఖ్యమంత్రి, మంత్రులు, ఈ సందర్భంగా శాలువా, మెమోంటో లతో సత్కరించారు. సన్మానం అందుకున్న వారిలో నవతెలంగాణ సీనియర్ సబ్ ఎడిటర్లు టి.శశికళ, వి.ఆశాభారతి, ఎన్‌టీవీ రిపోర్టర్ రాధిక తదితరులున్నారు. అంతకు ముందు మహిళా జర్నలిస్టులకు వృత్తిపరమైన అంశాలపై పలు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో సగం కాదు... నింగీ నేలా మీరే

(మొదటిపేజీ తరువాయి)

బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి', 'తల్లికి వందనం' వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా నిలుస్తోందని, ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. భావితరాల్లో మహిళల పట్ల గౌరవం పెంచేందుకు విద్యావ్యవస్థలో కీలక మార్పులు చేశామని లోకేశ్ వెల్లడించారు. నైతిక విలువల సలహాదారుగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును నియమించి, వారి సూచనలతో పాఠ్యాంశాల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. పాఠ్యపుస్తకాల్లో స్త్రీ, పురుషులను సమానంగా చూపే చిత్రాలనే ముద్రించామన్నారు. సమాజంలో తరచూ వినిపించే "ఆడపిల్లలా ఏడవొద్దు", "గాజులు తొడుక్కోలేదు", "చీర గాజులు పంపిస్తా" వంటి మాటలు ఎవరు మాట్లాడినా తప్పేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే సినిమాలు, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరిచే భాష, సన్నివేశాలు ఉండకూడదని తాను పోరాడుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళామూర్తుల సహనానికి, శక్తికి లోకేశ్ పాదాభివందనం చేశారు.

# రాష్ట్రపతి ఆవేదన నన్ను కలచివేసింది

(మొదటిపేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ద్రౌపది ముర్ము, అక్కడి పరిస్థితులపై చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని, అవి తనను తీవ్ర ఆందోళనకు గురిచేశాయని పవన్ పేర్కొన్నారు. సంతాల్ సామాజిక వర్గం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఒక సదస్సును నిర్వహించినప్పుడు, అందులో ఆ వర్గానికి దక్కాల్సిన గౌరవం, ప్రాధాన్యత కచ్చితంగా ఉండాలని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఎవరి కోసమైతే ఈ సదస్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారో, ఆ సంతాల్ కమ్యూనిటీకి చెందిన సభ్యులే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తడం అత్యంత విచారకరమని ఆయన అన్నారు. ఇలాంటి సాంస్కృతిక సమావేశాలు అందరినీ కలుపుకుపోయేలా, సున్నితత్వంతో కూడిన పరిపాలనా ప్రణాళికతో జరగాలని హితవు పలికారు. ముఖ్యంగా భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదన్నారు. భారతదేశ అస్తిత్వంలో, మన దేశ ఖ్యాతిలో గిరిజన సమాజాలు అంతర్భాగమని పవన్ కల్యాణ్ కొనియాడారు. వారి సంస్కృతి, సంప్రదాయాలు, వారి గళానికి ఎల్లప్పుడూ నిజాయతీతో కూడిన గౌరవం లభించాల న్నారు. గిరిజనుల మనోభావాలను దెబ్బతీసేలా, రాజ్యాంగ అధిపతికి అసౌకర్యం కలిగించేలా జరిగిన ఈ సంఘటన దురదృష్టకరమని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగకుండా పాలకులు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటు - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి
- సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం
- మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

# భారతీయ సంస్కృతిలో మహిళలకు విశిష్ట స్థానం





**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో మహిళలకు ఎప్పటి నుంచో విశిష్ట స్థానం ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మదనపల్లి పట్టణంలో గోల్లపల్లి బైపాస్ రోడ్డులోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ నిషాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారని, 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మహిళా దినోత్సవాన్ని ప్రకటించిన తర్వాత ప్రతి సంవత్సరం ప్రత్యేక థీమ్‌తో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఈ సంవత్సరం గివ్ టు గైన్ థీమ్‌తో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతున్నదని అన్నారు. మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో మహిళలకు ఎప్పటి నుంచో విశిష్ట స్థానం ఉందని తెలిపారు. లక్ష్మీనారాయణ, సీతారామ, రాధాకృష్ణ వంటి పేర్లలో ముందుగా మహిళకు ప్రాధాన్యత ఇవ్వడం మన సంస్కృతిలో ఉన్న గొప్పతనాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటి నుంచే మహిళలకు సమాన హక్కులు కల్పించబడిన విషయాన్ని గుర్తు చేశారు. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మహిళలకు ఇచ్చిన గౌరవం ఎంతో విశిష్టమని తెలిపారు. ఉదాహరణకు అమెరికా స్వాతంత్ర్యం పొందిన దాదాపు 144 సంవత్సరాల తర్వాత మహిళలకు ఓటు హక్కు లభించగా,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుంచే మహిళలకు సమాన హక్కులు కల్పించబడినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా సాధికారతకు ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి రంగంలో, విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల ఎన్నికల్లో తదితర రంగాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థిక సాధికారతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోందని తెలిపారు. ఎన్ .టి.. ఆర్ భరోసా పెన్షన్ కానుకను జిల్లా లో 1,11,742 మంది మహిళా పింఛను దారులకు ప్రతి నెల 1వ తేదిన లబ్దిదారుల ఇళ్ళ వద్దనే ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛను పంపిణీ చేయడం జరుగుతున్నది. ఇందుకొరకు ప్రతి నెల రూ.48.06 కోట్లు పంపిణీ చేయడం జరుగుతున్నదని, ఆగష్టు 1 వ తేదీన కొత్తగా 3987 మంది వితంతువులకు స్పౌస్ పెంచనులు మంజూరు చేయడం జరిగినదని తెలిపారు. అన్నమయ్య జిల్లా లోని గ్రామీణ ప్రాంతాలలోని ఎస్ హెచ్ జి లకు బ్యాంక్ లింకేజి పథకం ద్వారా 2025 ఆర్థిక సం.నకు గాను స్వయం సహాయక సంఘ సభ్యులు తమ జీవనోపాధులు మెరుగు పరుచుకోవడానికి బ్యాంక్‌లు ద్వారా ఋణాలు మంజూరు చేయడం జరుగు చున్నదని, ఇందుకు సంబంధించి 2025-26 సం.నకు 16,133 సంఘాలకు రూ.1444.71 కోట్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగినది. ఇందులో ఇప్పటి వరకు 10,577 సంఘాలుకు రూ.1403.71 కోట్లు అందించడం జరిగినదని పేర్కొన్నారు. స్త్రీనిధి మహిళా బ్యాంక్ ద్వారా స్వయం సహాయక సంఘ మహిళలకు రూ.1,00,000లు వరకు జీవనోపాదుల కొరకు ఋణాలు మంజూరు చేయబడుచున్నదని ఇందుకు సంబంధించి. 2025-26 సం.నకు 35,622 మందికి రూ.226.53 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 35,622 మందికి రూ.269.19 కోట్లు మంజూరు చేయడం జరిగినదని అన్నారు. ఉన్నతి పథకం ద్వారా స్వయం సహాయక సంఘ మహిళలలోని ఎస్.సి, ఎస్.టి మహిళలకు వివిధ జీవనోపాధుల నిమిత్తము వడ్డీ లేకుండా రూ.50,000లు నుండి 1,00,000 లు వరకు రుణాలు అందరూ చేయడం జరుగుతున్నదని, 2025-26 సంవత్సరంనకు 2,142 మందికి రూ.11.97 కోట్లు లక్ష్యం కాగా , ఇప్పటివరకు 1879 మందికి రూ.12.56 కోట్లు మంజూరు చేయడం జరిగినదని అన్నారు. సురక్షితమైన సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి సంస్కారాలను అందించా ల్సిన అవసరం ఉందన్నారు. చిన్నపిల్లలపై జరుగుతున్న దాడులను నివారించాలంటే కుటుంబ స్థాయిలోనే అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్ల వినియోగంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. పిల్లలు ఎలాంటి కంటెంట్ చూస్తున్నారు, ఎవరితో సంభాషిస్తున్నారు అన్న విషయాలను పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా యువతులు సోషల్ మీడియాలో ఫేక్ ప్రొఫైల్స్ ద్వారా మోసపోవకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చిన్నపిల్లలకు గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించడం చాలా అవసరమని పేర్కొన్నారు. ఎవరు అనుచితంగా ప్రవర్తించినా వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని పిల్లలకు చెప్పాలని సూచించారు. అలాగే అబ్బాయిలకు కూడా మహిళల పట్ల గౌరవ భావం పెంపొందేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.



**మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటు**

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు పేర్కొన్నారు. గ్రామ స్థాయికి వెళ్లి మహిళల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని మారుమూల గ్రామాల వరకు వెళ్లి మహిళల సమస్యలను తెలుసుకునే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం, అలాగే మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడంలో మహిళల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలపై లేదా చిన్నపిల్లలపై ఎటువంటి అన్యాయం జరిగినా దానిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు. చాలాసార్లు సమస్యలు కుటుంబంలో లేదా పరిసరాల్లోనే పరిమితం అవుతున్నాయని, అయితే సమయానికి పోలీసులకు సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని సమాజంలో ఇతరులకు జరిగిన అన్యాయం మనకు జరగదని అనుకోవడం సరికాదని పేర్కొన్నారు. అందువల్ల మహిళలు తమ హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. తమ ఇంట్లో, వీధిలో, గ్రామంలో లేదా సమాజంలో ఏదైనా సమస్య ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.మహిళల భద్రతకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఏ సమయంలోనైనా ఫోన్ ద్వారా లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు తమ లక్ష్యాలను సాధించే దిశగా ధైర్యంగా ముందుకు సాగాలని, వారి భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

**సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం**

మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధి కోసం మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని మదనపల్లి శాసన సభ్యులు పేర్కొన్నారు. కుటుంబం నుండి సమాజ నిర్మాణం వరకు మహిళల సేవలు అపారమని, మహిళలే కుటుంబానికి ఆధారం, సమాజానికి మార్గదర్శకులని తెలిపారు.ప్రతి విజయం వెనుక మహిళల ప్రోత్సాహం, త్యాగం, కృషి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తల్లి, చెల్లి, భార్యగా మహిళలు కుటుంబాన్ని సమగ్రంగా నిలబెడతారని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బ్యాంకుల నుండి పెద్ద మొత్తంలో రుణాలు అందుతున్నాయని చెప్పారు. మహిళలు ఆ రుణాలను సమర్థవంతంగా వినియోగించి వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. మహిళల రుణాల తిరిగి చెల్లింపు రేటు అధికంగా ఉండటం వారి బాధ్యతాభావాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహనిర్మాణ పథకాలు, గ్యాస్ సిలిండర్ల పంపిణీ, విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం వంటి పథకాలు,పెన్షన్ పథకాల ద్వారా ఆర్థిక భరోసా పెన్షన్ పథకాల ద్వారా వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర అర్హులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసి వారి చదువుకు పూర్తి బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి - సెర్ప్ మరియు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 120 మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నతి ఋణాల పంపిణీ (క్రింద కోటి డెబ్బై లక్షల యాబై వేల రూపాయల ), 2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ,ఉన్నతి,శ్రీనిధి, మెప్మా మరియు మహిళా ఎంటర్ పెన్యువార్స్ కు గాను 28,678 స్వయం సహాయక సంఘాలకు రూ. 2190.24 కోట్ల రూపాయల మేగా చెక్కులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరిని అలరింపజేసింది . అనంతరం వివిధ శాఖల మహిళా అధికారులకు, ఉద్యోగులకు, ఎన్జీవోలకు, స్వచ్ఛంద సంస్థల మహిళలు, స్వయం సహాయ సంఘాల మహిళలకు, విద్యార్థినులకు షీల్డ్ ను అందించారు. ఈ కార్య క్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని హైమావతి, హార్టికల్చర్ అధికారిని సుభాషిని, డిఆర్‌డిఏ పి డి నాగేశ్వరరావు, మెప్మా పీడీ లక్ష్మి, డాక్టర్ కోటీశ్వరమ్మ, జిల్లా సమైక్య ప్రెసిడెంట్ మంజుల, పిఓఆర్‌డి ఎన్జీవో లలితమ్మ, వెలుగు ఎన్జీవో భాగ్యలక్ష్మి, చైతన్య చిల్డ్రన్స్ హోమ్ ప్రతినిధి కవిత, జిల్లా అధికారులు,వివిధ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**వేంపల్లె – సూర్య వాస్తవం :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్-ఎస్ యూనిట్లు 2 మరియు 4 సంయుక్తంగా వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమం రత్నకుమారి మరియు డా. కోటేశ్వరి మార్గదర్శకత్వంలో నిర్వ హించ బడింది. ఈ వాకథాన్‌లో విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల శక్తి, సమానత్వం మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. ఆర్.కె. వాలీ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. ప్రియా కార్యక్రమంలో పాల్గొని మహిళల శక్తి, భద్రత మరియు సమాజంలో వారి బాధ్యతల ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆమె ప్రోత్సహించారు.డైరెక్టర్ కుమార్ స్వామి గుప్త ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ యూనిట్లను అభినందిస్తూ, విద్యార్థులు ఇటువంటి సామాజిక అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమం మహిళల సాధికారత, ఐక్యత, గౌరవం అనే సందేశంతో విజయవంతంగా ముగిసింది అని తెలిపారు.

**టిడిపి బిసి నేత దక్కారమేష్ ఆధ్వర్యంలో...**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను టిడిపి బిసి విభాగం నేత దక్కారమేష్ ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతంలో సింగారెడ్డి సునీత, దక్కా తులశమ్మ, లక్ష్మీదేవి లకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు సమాజానికి ఆదర్శమని, వీరి సేవలు ఎంతో గొప్పవని, అన్ని రంగాల్లో పురుషులకు సమానంగా రానిస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు పెద్దపీట వేససిందన్నారు. చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, నాయకులు దక్కా రాజా తదితరులు పాల్గొన్నారు.

**గుత్తిలో...** గుత్తిలో స్థానిక సిపిఎం కాలనీ లో మహిళా సంఘం సిఐటి యు ఎస్ఎఫ్ఐ సంఘాల ఆ ధ్వర్యంలో అంతర్జాతీయ మ హిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 60 మంది మ హిళలు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా రేణుక నిర్మల మాట్లాడుతూ మహిళలపై జ రుగుతున్నా హింస,హత్యా చారాలు,గంజాయిని అరిక ట్టాలని,వీటి మీద రాబోయే కాలంలో ఉద్యమాలు పోరా టాలు నిర్వహిస్తామని మహి ళల హక్కుల కోసం పోరాడు తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి రేణుకమ్మ,సిఐటి యు మండల కార్యదర్శి నిర్మ ల,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్,కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జు న,ఎస్ఎఫ్ఐ మండల కార్య దర్శి నవీన్ తదితరులు పాల్గొ ని కార్యక్రమాన్ని విజయవం తం చేయడం జరిగింది. ఈ కా ర్యక్రమంలో పాల్గొన్నవారు వ్య వసాయ కార్మిక సంఘం ఓన్ను రమ్మ రామేశ్వరి ఆదిలక్ష్మి తది తరులు పాల్గొన్నారు



## మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం**

రాయచోటి నియోజకవర్గం, ఆర్డీవో కార్యాలయంలో ఆది వారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో రాయ చోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి పరిమితం కాకుండా ఆర్థిక వ్యవస్థలో, విద్య వ్యవస్థలో, ఉద్యోగ వ్యవస్థలో కీలక భాగ్య స్వాములుగా ఉండాలని మహిళను ఉద్దేశించి ప్రస్తావించారు. మన తెలుగు దేశం ప్రభుత్వము వంటింటి భారాన్ని తగ్గించేందుకు ఉచిత గ్యాస్ సిలిండర్ అందించడం జరిగింది అలాగే ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటికే మహిళలు లబ్ధి పొందారని తెలిపారు. డ్వాక్రా మహిళల అభివృద్ధి కోసం రుణ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం, ఎస్సీ, ఎస్టీ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించడం, “తల్లికి వందనం” పథకం ద్వారా 67 లక్షల మంది తల్లులకు రూ.10 వేల కోట్లను నేరుగా ఖాతాల్లో జమ చేయడం వంటి పథ కాలు మహిళల సాధికారతకు తోడ్పడుతున్నాయని తెలియజేశారు

## గర్భిణులకు ఉచిత ఆటో సదుపాయం




**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గర్భిణుల కోసం 24, గంటలు ఉచితంగా ఆటో సదుపాయం అందుబాటులో ఉంటుంది. గర్భిణులు, హాస్పిటల్‌కి వెళ్లాలనుకున్న వారు, కేవలం ఒక్క ఫోన్ కాల్ చేయండి. 10 నుంచి 15 నిమిషాల్లోపు ఆటో మీ ఇంటి దగ్గరకు వస్తుంది మీరు వెళ్లాలనుకున్న గవర్నమెంట్ హాస్పిటల్ అయినా ప్రైవేట్ హాస్పిటల్ అయినా మిమ్మల్ని సేఫ్టీగా ఆటోలో డ్రాప్ చేయడం జరుగు తుంది. మరి, ట్రీట్మెంట్ అయిపోయిన తర్వాత ఒక్క ఫోన్ కాల్ చేయండి, సేఫ్టీగా ఆటోలో మీఇంటి దగ్గర డ్రాప్ చేయడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని గుత్తి,మున్సిపాలిటీ పరిధిలో,ఉన్న గర్భిణీ స్త్రీలు అందరూ,సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను అన్నారు. తాము ఉచిత సేవ కార్యక్రమాన్ని మొదలుపెట్టి దాదాపుగా మూడు సంవత్సరాలవుతుంది మరి, ఈ మూడు సంవత్సరాలలో ఎంతోమంది గర్భిణులను ఆటోలో ఎక్కించు కుని, గవర్నమెంట్ హాస్పిటల్లో, ప్రైవేట్ హాస్పిటల్లో డ్రాప్ చేశారు. గర్భిణులు ఉచిత సేవ ఆటో కోసం సంప్రదించండి.. సెల్-నెంబర్,7702985362, సామాజిక కార్యకర్త, ఆటో నజీర్, గుత్తి..

## మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెడబల్లి సుష్మ**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెడబల్లి సుష్మ మాట్లాడుతూ,ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు కొలువై ఉంటారు. అంటే ఆ ఇల్లు లేదా సమాజం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది. యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రాఫలా క్రియా ఎక్కడైతే స్త్రీలకు గౌరవం లభించదో, అక్కడ చేసే ఏ పనులైనా, ఎంతటి గొప్ప కార్యాలైనా ఫలితాన్ని ఇవ్వవు నిష్ఫలమవుతాయి.

**మహిళలను గౌరవిద్దాం మెరుగైన సమాజం నిర్మిద్దాం**

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.శృష్టిలో మహిళలు పురుషులు సమానం కాదు మహిళలే ఎక్కువ స్త్రీ లు పురుషులు చేసే ఏ పనైనా చేయగలరని ఆమె అన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని జరుపు కుంటాము. మహిళల సాధనలను గుర్తించి, వారి కృషిని గౌరవించే రోజు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పది.ఒక మహిళ అనేది కేవలం ఒక వ్యక్తి కాదు. ఆమె తల్లి, అక్క, చెల్లి, గురువు, నాయకురాలు వంటి అనేక పాత్రలు పోషిస్తుంది. ఒక కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి మహిళలలో ఉంది.మన దేశంలో కూడా ఎంతో మంది గొప్ప మహిళలు ఉన్నారు. ఉదాహరణకు సరోజిని నాయుడు , ఝాన్సీ లక్ష్మీబాయి,ఇందిరా గాంధీ , కల్పనా చౌలా , మరియు మదర్ థెరిస్సా వంటి వారు తమ ప్రతిభతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. వారు మనకు స్ఫూర్తి.మహిళలు చదువుకుంటే కుటుంబం అభివృద్ధి చెందుతుంది. కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకే మహిళలకు విద్య, గౌరవం, సమాన హక్కులు చాలాముఖ్యమైనవి.మనందరం మహిళలను గౌరవించాలి, వారికి సహాయం చేయాలి, వారి కలలను నెరవేర్చడానికి ప్రోత్సహించాలి. చివరిగా నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే ఇప్పటికి దేశంలో మహిళలకు రక్షణ కరువైంది అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకృష్ణదేవరాయల కాలంనాటి బయటపడిన తామ్రపత్రాలు

**ఉరవకొండ - సూర్య వాస్తవం :** ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో విజయనగర సామ్రాజ్యం కాలానికి చెందిన చారిత్రక రాగి పలకలు వెలుగులోకి వచ్చాయి. శ్రీకృష్ణదేవరాయలు పాలన కాలానికి చెందిన తామ్రపత్రాలుగా నిపుణులు గుర్తించారు. ప్రస్తుతం తూమటి సుధాకర్ ఇంట్లో ఉన్న ఈ పలకలను ఆర్కియాలజీ శాఖ పరిశీలించగా, క్రీస్తుశకం 1449--1527 మధ్యకాలానికి చెందిన శాసనాలుగా తేలింది. సంస్కృతం, తెలుగు భాషల్లో నాగరి లిపిలో ఈ శాసనాలు చెక్కబడ్డాయి. ఉరవకొండ ప్రాంతం బళ్లారి మరియు విజయనగరా సామ్రాజ్య అధీనంలో ఉండటం వల్ల, యుద్ధ తంత్రాలు మరియు వ్యాపార పరంగా రాకెట్ల వంటి గ్రామాలు కీలక పాత్ర పోసించాయి.



# ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలి

- అంగన్వాడీ, ఆశా మహిళల సమస్యలు పరిష్కరించాలి.
- బంగారు తల్లి, అమ్మ హస్తం పథకాలను పునరుద్ధరించాలి.
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని, అంగన్వాడీ, ఆశా మహిళల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన బంగారు తల్లి, అమ్మ హస్తం పథకాలను పునరుద్ధరించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 1914 సంవత్సరం నుంచి మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని,మహిళల రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారతను సాధించడమే ఈ దినం లక్ష్యమని తులసి రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఉందని తులసి రెడ్డి అన్నారు. అనిబిసెంట్, సరోజినీ నాయుడు, ఇందిరాగాంధీ, సోనియా గాంధీ ఏఐసిసి అధ్యక్షులుగా పదవులు అలంకరించారు. శ్రీమతి ప్రతిభా పాటిల్ రాష్ట్రపతిగా, శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా, మీరాకుమార్ లోక్సభ స్పీకర్గా ఉన్నత పదవులు అలంకరించారు.కేంద్రం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళల రాజకీయ, సాంఘిక,ఆర్థిక సాధికారిత కోసం డ్వాక్రా పథకాన్ని, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణాలు,వడ్డీ లేని రుణాలు,విద్యా ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, బంగారు తల్లి,అమ్మ హస్తం లాంటి పథకాలను అమలు చేశాయని తులసి రెడ్డి గుర్తు చేశారు. వైకాపా పాలనలో మహిళా దినోత్సవం రోజున అమరావతి మహిళ మీద దుశ్శాసనపర్వం జరగడం దురదృష్టకరమన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం అంగన్వాడీ మహిళ పట్ల వ్యవహరించిన తీరు అమానుషమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం క్రింద పేర్కొన్న డిమాండ్లపై దృష్టి సారించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

**1. ఆడబిడ్డ నిధి.**

టిడిపి కూటమి అధికారంలోకి వస్తే 19 -59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు ఆడబిడ్డ నిధి పథకం కింద నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని సూపర్ సిక్స్‌లో భాగంగా చెప్పడమే కాకుండా, మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగింది. రాష్ట్రంలో దాదాపు కోటి 80 లక్షల మంది ఆడబిడ్డలు ఈ మధ్య వయసులో ఉన్నవారు ఉన్నారు.20 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఈ పథకాన్ని అమలు చేయలేదు. 2026 -27 బడ్జెట్లో కూడా ఈ పథకానికి నిధులు కేటాయించలేదు. ఆడబిడ్డలను నమ్మించి మోసం చేయడం మంచిది కాదు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నయినా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు ప్రారంభించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

2. అంగన్వాడీ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక. బాల బాలికల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం, శిశు మరణాలు తగ్గించడం, పూర్వ పాఠశాల విద్య నేర్పించడం, టీకాలు వేయించడం, గర్భిణీ స్త్రీల, బాలింతల ఆరోగ్య సంరక్షణ తదితర బహుళ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని 1975లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ అంగన్వాడీ వ్యవస్థను ప్రారంభించింది. అంగన్వాడీ మహిళలు తల్లిగా,ఉపాధ్యాయురాలిగా, డాక్టర్ గా,నర్సుగా బహుముఖ సేవలు అందిస్తున్నారు.కానీ వారికి ఇస్తున్న జీతం చాలా తక్కువ. అంగన్వాడీ వర్కర్లకు నెలకు రూ.11500 రూపాయలు, అంగన్వాడీ హెల్పర్లకు నెలకు 7000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అమలు కావడం లేదు. కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని,పదవి విరమణ సందర్భంగా గ్రాచుటీ ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమకు కూడా వర్తింపచేయాలని వారు కోరుతున్న డిమాండ్లు చాలా సమంజసమైనవి, ప్రభుత్వం వెంటనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ మహిళల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

3. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి.

4. బాలిక, మహిళా సాధికారిత కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బంగారు తల్లి పథకాన్ని అమలు చేసింది తరువాత అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం, వైకాపా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేయడం దురదృష్టకరం.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరించాలని కూటమి ప్రభుత్వానికి తులసి రెడ్డి సూచించారు.

5. అమ్మ హస్తం

తొమ్మిది రకాల నిత్యా వసర వస్తువులను సబ్సిడీ ధరకు చౌక ధర దుకాణాల ద్వారా తెల్ల కార్డుదారులకు అందించే విధంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మహస్తం పథకాన్ని అమలు చేసింది తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాలు ఈ పథకాన్ని రద్దు చేయడం శోచనీయం.అమ్మ హస్తం పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని కూటమి ప్రభుత్వానికి తులసి రెడ్డి సూచించారు.

## బీసీ బాలుర వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ

**- విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా**

**- సొంత నిధులతో క్రికెట్ కిట్ పంపిణీ**

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ బి.సి. బాలుర వసతి గృహం-2ను ఆదివారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని గదులు, వంటశాల మరియు పరిసరాలను స్వయంగా పరిశీలించిన ఆయన, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కోడిగుడ్డు, పాలు మరియు ఇతర పోషకాహార పదార్థాలు విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో పరిశుభ్రత, తాగునీటి సరఫరా, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. అలాగే వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి , మంచి చదువుతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

**క్రీడలకు ప్రోత్సాహం -- క్రికెట్ కిట్ పంపిణీ**

చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలనే ఉద్దేశంతో, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తన సొంత నిధులతో కొనుగోలు చేసిన క్రికెట్ కిట్టును విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడలు శారీరక ధృడత్వాన్ని ఇవ్వడమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.



## ఎంపీఈఓల రెగ్యులరైజేషన్ వెంటనే చేయాలి

**- ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి డిమాండ్**



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** వ్యవసాయ శాఖలో ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్న మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను (ఎంపీఈఓలు) వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసన మండలిలో ప్రత్యేక నివేదన ద్వారా ఆయన మాట్లాడుతూ, ఎంపీఈఓలు తక్కువ జీతంతో అధిక పని ఒత్తిడిలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీఈఓల సేవలను గుర్తించి వారి జీతాలను పెంచి, ఉద్యోగాలను క్రమబద్ధీ కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ రంగానికి కీలకంగా పనిచేస్తున్న ఎంపీఈఓలకు తగిన గౌరవం, భద్రత కల్పించాలని ఆయన అన్నారు.


## కన్నుల పండుగగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి కల్యాణోత్సవం



**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లెలోని సాయి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో నిర్వహించే దుర్గమ్మ నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవాల్లో చివరి రోజు భాగంగా అర్చకులు బ్రహ్మశ్రీ రాయిపెద్ది సుబ్బరామశర్మ, బ్రహ్మశ్రీ శంకరమంచి సాయిప్రసాద్ నేతృత్వంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించామని ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు.ఉదయం ప్రతిష్టా హోమం,శాంతి పౌష్టిక హోమం, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ఠ,ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి,శాంతి కళ్యాణం మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రతిష్టా మహోత్సవాలు ముగిశాయని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో భారీగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

# మహిళల చదువుతోనే దేశాభివృద్ధి

**- ఐద్వా, జెవివి యుటిఎఫ్, సిఐటియు నాయకులు**
**- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**




**డోన్ -సూర్య వాస్తవం :** మహిళలు అని రంగాలలో ముందుండి దేశాభివృద్ధి మహిళల చదువుతోనే సాధ్యం అవుతుందని తెలియజేశారు డోన్ పట్టణంలో ఆదివారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో జెవివి, ఐద్వా, సీఐటీయూ, యూటీఫ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళ దినోత్సవం యూటీఎఫ్ సహాధ్యక్షురాలు శంషాద్ బేగం అధ్యక్షతన జాతీయ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవాధ్యక్షులు నరసింహులు జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యంశెట్టి, యుటిఎఫ్ నాయకులు సుదర్శన్ మాట్లాడుతూ మహిళలందరూ చదువుకుంటేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళా సాధికారత మాటల్లో కాక చేతుల్లో ఉండాలన్నారు. ఒకవైపు ఇంటి బాధ్యతలు నిర్వహిస్తూ మరోపక్క తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ నిరంతరం విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్న మహిళలు అందరికంటే అత్యంత ఉన్నతమైన వారని, మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని, పురుషులతో సమానంగా ఎదుగుతున్నారన్నారు. కానీ సమాజంలో స్త్రీల పట్ల ఇంకా చులకన భావం ఉందని, మహిళలందరూ దాన్ని అధిగమించడానికి ప్రయత్నించాలన్నారు. ఎందరో మహిళలు ప్రజాప్రతినిధులుగా, దేశ ప్రథమ పౌరురాలుగా, శాస్త్రవేత్తలుగా, న్యాయమూర్తులుగా, మంత్రులుగా, పోలీస్ అధికారులుగా మిగతా ఎన్నో రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారు. అంతరిక్షంలో అడుగుపెడుతున్న మహిళలు ఎందరో. వారి స్ఫూర్తితో మహిళలందరూ ముందుకు వెళ్లినప్పుడే, తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసినప్పుడే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమం అనంతరం మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీకాంత్, రామాంజనేయులు , జెవివి నాయకులు లతీఫ్, గోపాల్, యూటీఎఫ్ నాయకులు సాలయ్య, చంద్రమోహన్, అమీర్ బాషా, నాగరాజు, సీఐటీయూ ప్యాపలి నాయకులు అబ్దుల్ రహ్మాన్,రైతు సంఘం నాయకులు మద్దయ్య, ఉపాధ్యాయులు సోమ్లి బాయి, ప్రసూన, శశికళ, అజీజ్ బాను తదితరులు పాల్గొన్నారు.



# శ్రీదుర్గమ్మ దేవస్థానాన్ని దర్శించిన తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** మార్చి 6, 7, 8 తేదీలలో వేంపల్లి సాయి నగర్ కాలనీలో శ్రీ దుర్గమ్మ దేవస్థానం ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి, సింహవాహన, ధ్వజ, శిఖర కలశ ప్రతిష్ట, పంచలోహ విగ్రహ చర ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. మహోత్సవం చివరి రోజు అయిన 8వ తేదీ ఆదివారం రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, ఐచర్ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతతని కలిగిస్తాయని అన్నారు. వేంపల్లి సాయి నగర్ కాలనీలో మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ దుర్గమ్మ దేవస్థానాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్మించడం ప్రతిష్టా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

# మహిళ అంటే అద్భుతాలు సృష్టించే మహాశక్తి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** అమ్మగా అంతులేని ప్రేమను, భార్యగా అండను, సోదరిగా తోడును పంచే మహిళలకు పాదాభివందనాలు తెలుపుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. ప్రతి రూపంలోనూ ప్రపంచాన్ని నడిపిస్తూ సమాజంలో మహిళలు ఎంతో గొప్ప వారని విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ మేడా ప్రదీప్ కుమార్ తెలిపారు. విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ ప్రదీప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేంపల్లె పోలీస్ స్టేషన్ మహిళా పోలీస్ రమణమ్మను,వేంపల్లె ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) మహిళా విభాగ్ వైస్ ప్రెసిడెంట్ బీజీఎస్ నాగలక్ష్మి, వేంపల్లె ఏఎన్ఎం తులసి, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మిలతో పాటు వివిధ రంగాల్లో ఉన్న పలువురు మహిళలను విజయభారతి స్కూల్ మహిళా ఉపాధ్యాయులు శాలువతో న్మానించారు. అవకాశం ఇస్తే ప్రపంచంలో అద్భుతాలు సృష్టించే మహాశక్తులని, వంటింటికే పరిమితం కాకూడదని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కొనియాడారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ తమను గుర్తించి సన్మానించినందుకు స్కూల్ కరస్పాండెంట్, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాసేవకై యువత 'ఆప్'తో కలిసి ముందడుగువేయాలి

**- ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా కన్వీనర్ సాజిద్ హుసేన్ పిలుపు**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు యువత సిద్ధం కావాలని ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా కన్వీనర్ సాజిద్ హుసేన్ యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాజిద్ హుసేన్ మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో ఉన్న పార్టీల పేర్లు మార్చుతున్నాయి గానీ సామాన్య ప్రజల భవిష్యత్తు మారడం లేదంటూ ఆయన అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రజా భవిష్యత్తు భావితరాల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు మార్చాలంటే ఆమ్ ఆద్మీ పార్టీ లాంటి హానెస్ట్ పార్టీని మన జిల్లాలోనూ మన రాష్ట్రంలోనూ అధికారంలోకి తీసుకురావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా ప్రజలకు సూచిస్తున్నామన్నారు, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు యువత ముందడుగు వేయాలని అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వం లోని ఆమ్ ఆద్మీ పార్టీని అధికారంలోకి తెచ్చి రాష్ట్రంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించుకునే దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఇదివరకు మన రాష్ట్రంలో ఎన్నికలకు డబ్బు బలం మధ్య బలం తో అధికారంలో వచ్చిన ఆ పార్టీలు ఆ నాయకులు గద్దెనెక్కాగా ఏ విధంగా రాష్ట్ర ప్రజలను దేశ ప్రజలను దోచుకుంటున్నారో తెలియని అంశమైత్తే కాదని విద్య, వైద్యం, విద్యుత్,తాగునిటీ,సాగునిటీ పారిశోద్యంలో రోడ్డు, లైట్లు కార్పొరేటర్ సంస్థల పెత్తందారి కనుసందాల్లో నడుస్తుందని వాటిని గాడిలో పెట్టేందుకు ఈ ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని వీటిని సరైన గాడిలో పెట్టాలంటే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యామ్నాయం ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలు గ్రహించాలన్నారు. ఇందుకు ఉదాహరణ ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ నాయ కత్వం లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం విద్య వైద్యం ఉచిత కరెంటు తాగునీరు సాగునీరు మహిళలకు ఉచిత బస్సు,నూతన కాలవలు నూతన రోడ్డు నిర్మాణాలు రాష్ట్ర సుందరీకరణను యువతరాల భవిష్యత్తు మార్చే దిశగా తెచ్చిన పెను మార్పులే కారణమని అదే విధంగా ఆంధ్రప్రదేశ్లోనూ నేటి యువతరానికి బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఆమ్ ఆద్మీ పార్టీ దేనని వారు ప్రజలకు సూచించారు. కావున రాబోవు ప్రతి ఎన్నికకు ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీతో నడిచేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధమవ్వాలని పేరుపేరునా కొడుతున్నామంటూ సాజిద్ హుస్సేన్ ప్రజలకు సూచించారు. ఈ కారిక్రమశీలో జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా. జిల్లా ఉపాధ్యక్షుడు దాదా పీర్. సూపర్ సన్ డాక్టర్ బేరీల శ్రీనివాసులు యూత్ విగ్. ఎస్ఎండి ఆరిఫ్, ఆశరఫ్ తదితరులు పాలొగొన్నారు.

# ముద్రగడ పద్మనాభంతో రాయల్ కాపునాడు నాయకుల కలయిక



**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం :** రాష్ట్ర కాపునాడు ఉద్యమ నాయకుడు, రాష్ట్ర వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం కడప నగరంలోని ఒక వివాహానికి హాజరైన సందర్భంగా మానసా ఇన్ హోటల్ నందు రాయల్ కాపునాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులివెందులరాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు,రాష్ట్ర యూత్ అధ్యక్షుడు కావలికృష్ణతేజ,కార్పొరేటర్ కిరణ్ రాయల్, కడప జిల్లా అధ్యక్షుడు ఆకుల రవికుమార్, జిల్లా యూత్ అధ్యక్షుడు సాయి దత్త,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సనత్ కుమార్,మైదుకూరు అధ్యక్షుడు నగిరి శ్రీకాంత్, సింహాద్రిపురం బలిజ సంఘం అధ్యక్షుడు తుపాకుల రాఘవేంద్ర కార్యదర్శి ఆలమూరు పెద్ద వీరయ్యకడప నగర అధ్యక్షుడు ఉడుము సుబ్బయ్య రాయలసీమలోని బలిజ సంఘ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ కలిసి ముద్రగడ పద్మనాభం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయనకు రాయల్ కాపునాడు 2026 క్యాలెండర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ కాపునాడు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 24 జంటలకు పెళ్లిళ్లు జరిపించిన పైలా నరసింహయ్య

**- ఉచిత సామూహిక వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**







**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం తొండపాడు గ్రామంలో వెలిసిన శ్రీ బొలికొండ రంగ నాథ స్వామి దేవస్థానం నందు పైలా నరసిం హయ్య యాదవ్ చేతులు మీద చేస్తున్నటువంటి ఉచిత సా మూహిక వివాహాలకు ముఖ్య అతి థులుగా హాజరైన గుంతకల్లు నియో జకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముందుగా తొండపాడు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు అనంతరం తొండ పాడు గ్రామంలో వెలిసిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పైలా నరసింహా య్య యాదవ్ నిర్వహించిన 24 జం టలకు ఉచిత సామూహిక వివాహా లలో పాల్గొని నూతన వధూవరుల ను ఆశీర్వదించి ప్రతి ఒక్కరి వివాహ జీవితంలో సంతోషంగా ఉండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూఉచిత సామూహిక వివాహా లు నిర్వహించిన పైలా నరసింహా య్య యాదవ్ కి ముందుగా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు ఇ లాంటి మంచి కార్యక్రమాలకు పైలా నరసింహాయ్య యాదవ్ తో కలిసి పాల్గొనడం నాకు చాలా సంతోషక రంగా ఉందని తెలియజేశారు అలా గే పైలా నరసింహాయ్య యాదవ్ కుటుంబంపైన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి దివ్య ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని ఇంకా ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో మరెన్నో చేయాల ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుత్తి పట్టణం, మండల కూటమి నాయకులు కార్యకర్తలు అ నుబంధ కమిటీ సభ్యులు తొండపా డు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలో విలీనం చేయాలి

- బేడ బుడగ జంగాలను ఎస్సి జాబితాలో చేర్చాలి
- ఎస్సి, ఎస్టీ,బిసి స్టూడెంట్ మేనేజమెంట్ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలి
- ఎస్సి అంబేద్కర్ గురుకుల (బాయ్స్ ) పాఠశాలకు సొంతభవనాలు ఏర్పాటు చేయాలి
- జలదుర్గం గ్రామాన్ని లేక హుసేనాపురాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి
- ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ డి పట్టా కలిగిన రైతులకు అన్నదాత సుఖీ భవ నిధులు విడుదల చేయాలి
- డోన్‌లో జాతీయ మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి
- కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి



**డోన్ – సూర్య వాస్తవం :** డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలో కలుపుతానని ఇచ్చిన సి ఎమ్ హామీని నెరవేర్చుకోవాలని, డోన్ నుంచి నంద్యాల జిల్లాకు పోవాలంటే ఎక్కువ వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందని, కావున డోన్ నియోజకవర్గాన్ని కర్నూల్ జిల్లాలో కలపాలని, రాష్ట్ర వ్యాపితంగా బేడ బుడగ జంగాలను ఎస్సి జాబితాలో చేర్చి వారి పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఎస్సి సర్టిఫికెట్స్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ,బిసి స్టూడెంట్ మేనేజమెంట్ హాస్టల్స్ కు సొంత భవనాలు లేక చాలా దూరములో ఉండి పాములు, దొంగల నుంచి ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అదేవిదంగా ఎస్సి అంబేద్కర్ గురుకుల (బాయ్స్ )పాఠశాలకు సొంతభవనాలు లేక స్టేడియంలో తరగతులు, హాస్టల్స్ నిర్వహించడం దారుణమైన పరిస్థితి ఉందని, మరియు తమరు జలదుర్గం గ్రామములో మీటింగ్ లోజలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తాను అని ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఈ నంద్యాల జిల్లాలో చాలా మంది పేద రైతులు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటు డి పట్టా, పాస్ బుక్ లు కలిగిన రైతులకు అన్నదాత సుఖీ భవ నిధులు రావడం లేదని తమరు ఇచ్చిన మరొక హామీ డోన్ లో జాతీయ మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాను అని హామీని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా స్పోక్స్ పర్సన్ ఎమ్. జయరాం, లీగల్ సెల్ అధ్యక్షులు జీవన్,డిసిసి ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్, డిసిసి కార్యదర్శులు గోపి నాథరావ్, పి. శివరాముడు,మధు సూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగన్న, డోన్ పట్టణ అధ్యక్షులు శేఖర్,బేతంచెర్ల మండల అధ్యక్షులు డి. రామాంజనేయులు,ప్యాపీలి మండల అధ్యక్షులు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# బి.మఠంలో దద్దరిల్లిన పట్రా నాయుళ్ల ర్యాలీ

## - వేలాదిగా తరలివచ్చిన పట్రా కులస్తులు



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం :** తమ కులం ఉనికి కోసం మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో పట్రా నాయుళ్లు ఆదివారం నిర్వహించిన ర్యాలీ దద్దరిల్లింది.ఎన్నో ఏళ్లుగా తమ కులం అణగారి ఉందని,తమకంటే తక్కువ ఉన్న కులాలను కూడా ప్రభుత్వం గుర్తిస్తుందని,కానీ లక్షలాది మంది ఉండే పట్రా నాయుళ్ల కులాన్ని గుర్తించకపోవడం వారు తమ ఉనికిని చాటుకోవడానికి బ్రహ్మాండమైన ర్యాలీ నిర్వహించారు.రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాదిమంది పట్రా కులస్తులు ఈ సమావేశానికి హాజరై తమ కులం అభ్యున్నతి కోసం కదం తొక్కారు.గతంలో తమ కులం గుర్తింపు లేక పోవడంతో చాలా ప్రాంతాల్లో ఉండేది తమ కులం చెబితే ఇదెక్కడి కులము అనేవారని అన్నారు.అలాంటి తరుణంలో ప్రస్తుతం మా కులం దినదినాభివృద్ధి చెందుతూ రాజకీయంగా కూడా ఎదుగుతుండడంపై తమకు కూడా రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని వారు కోరారు. అలాగే తమ కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసుకునేందుకై ప్రయత్నం లో ఉన్నట్లు వారికి తెలియజేశారు. ప్రభుత్వాలు ఎన్నో మారుతున్న కూడా తమ కులానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. కదిరి ప్రాంతంలో తమ కులం ఎమ్మెల్యేను నిర్ణయించే అంత జనాభా ఉందని,అక్కడ మా కులం ఎవరికి మద్దతు తెలిపితే వారే ఎమ్మెల్యే అని వారు తెలియజేశారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు మా పట్రా కులాన్ని రాజకీయంగా గుర్తించి జనాభా ప్రాతిపదికపై పట్రా నాయులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వక్తలు ముక్తకంఠంతో తెలియజేశారు.

### పట్రా నాయుళ్ల అన్నదాన సదనం మరియు కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన పీఠాధిపతులు

మండల కేంద్రంలోని తెలుగు గంగ ప్రాజెక్టుకు పోవు దారి యందు నూతనంగా ఏర్పాటు చేసిన పట్రా నాయుళ్ళ అన్నదాన సదనం మరియు కళ్యాణ మండపాన్ని ఆదివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారు వేద మంత్రాలు భాజ భజంత్రీల నడుమ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మొదట కళ్యాణ మండపాన్ని రిబ్బన్ కత్తిరించి లాంచనంగా ప్రారంభించారు.అనంతరం ఆయన శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పూజలు నిర్వహించి,టెంకాయ కొట్టి లాంఛనంగా ప్రసంగించారు. ఆయన రాక సందర్భంగా, వచ్చిన పట్రాకులస్తులు స్వామి వారితో పోటీపడి ఫోటోలు తీయించుకున్నారు.అనంతరం ఆయన భోజనశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు,అధ్యక్షులు తిప్పన బ్రహ్మయ్య,కోశాధికారి కొండ నారాయణ,డైరెక్టర్లు మాధవ నాయుడు,సారె రామానాయుడు, ఎక్సైజ్ డిఎస్పి రమేష్,తాసిల్దార్ బాలా నాయుడు, పట్రా నాయుళ్ల జిల్లా అధ్యక్షులు గంగి నాయుడు, వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణ,ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ మరియు వేలాదిమంది పట్రా కులస్తులు పాల్గొని జయప్రదం చేశారు.



# అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లో ఎస్.ఆర్.కే విద్యార్థుల సత్తా



**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురంలో మాస్టర్స్ లర్నింగ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లో నగరంలోని ఎస్.ఆర్.కే హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఒకటో తరగతి విద్యార్థిని నిత్యశ్రీ జిల్లా స్థాయిలో ఐదో స్థానం సాధించగా, రెండో తరగతి విద్యార్థి జి.జ్ఞానతేజ్ చౌదరి జిల్లా స్థాయిలో నాల్గో స్థానం సాధించాడు. వారిని పాఠశాల కరస్పాండెంట్ కె.సునీత, డైరెక్టర్ టి.రాజా రమేష్ అభినందించారు. భవిష్యత్ లో మరింత పట్టుదలతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు శిక్షణనిచ్చిన అబాకస్ టీచర్లు సులోచన, శ్రావణి, ఉమా మహేశ్వరి, సరోజమ్మ కృషిని ప్రత్యేకంగా కొనియాడారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నకేశవరెడ్డి



**పామిడి – సూర్య వాస్తవం :** స్థానిక పట్టణ పరిధిలో 3, వార్డ్, వైఎస్ఆర్సిపి మేనల్లుడు వివాహశీ చైతన్య కాలనీలో వారి స్వగృహం నందు జరుగుతున్న వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా, ఆర్గనైజేషన్ సెక్రెటరీ, పామిడి చెన్నకేశవరెడ్డి టౌన్ కన్వీనర్ నాగూరు ఈశ్వర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమం లో శివ యాదవ్, కత్తిరిమల, సర్పంచ్, చంద్రా రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, సర్పంచ్ నరసింహ, టీచర్, బాలకృష్ణ నాగభూషణం, రమేష్, వైఎస్ఆర్సిపి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో భూమిరెడ్డి ఉమాదేవి



**చక్రాయపేట – సూర్య వాస్తవం :** చక్రాయ పేట మండలం గండి పుణ్యక్షేత్రంలో జరిగిన పోతుల నరేష్ చెల్లెలు అంకిత సాయికుమార్ నాయుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జివి రమణ, పార్టీ ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూ వరులను ఉమాదేవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరేష్ కుటుంబ సభ్యులతో ఉమాదేవి వివాహ వేడుకల్లో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఆప్యాయంగా గడిపారు ఈ కార్యక్రమంలో వివాహ బంధుమిత్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అరటి తోటలో అగ్నిప్రమాదం

## - సకాలంలో మంటలార్పిన ఫైర్ సిబ్బంది

**వేముల– సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గం వేముల మండల పరిధిలోని శేషన్న గారి పల్లెలో ఆదివారం అరటి తోటలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం జరిగింది. వివరాలలోకి వెళితే వేముల మండలం శేషన్న గారి పల్లెలో లక్ష్మీ నాయుడు తండ్రి నారాయణ రైతుకు చెందినటువంటి అరటి తోటలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా వేముల పోలీస్ స్టేషన్ ఎస్సై సమాచారం మేరకు ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి 50 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించగా సకాలంలో ఫైర్ సిబ్బంది రావడం కారణంగా సుమారు 3,50,000 విలువ చేసే పంటను అగ్ని ప్రమాదం నుండి తప్పించినట్లు ఫైర్ సిబ్బంది తెలియజేశారు.





# విశాల్ హీరోగా సుందర్. సి దర్శకత్వంలో 'మొగుడు'

హైదరాబాద్ బ్యూరో : విశాల్, సుందర్. సి కాంబోలో ఇది వరకు వచ్చిన 'ఆంబళ', 'మద గద రాజా' చిత్రాలు బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. ఇక ఇప్పుడు హ్యాట్రిక్ కొట్టే క్రమంలో ఈ ఇద్దరూ కలిసి 'మొగుడు' అనే మూవీ చేస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్నారు. డా. ఎ.సి. షణ్ముఖం ఆశీస్సులతో అవని సినిమాస్ ప్రై.లి., బెంజ్ మీడియా ప్రై.లి. బ్యానర్లపై ఈ మూవీని అరుణ్ కుమార్, ఖుష్బూ సుందర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నవదీప్, సంపత్, అజరు ఘోష్, గరుడ రామ్, వీటీవీ గణేష్, యోగి బాబు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు.

'మొగుడు' సినిమాకి సంబంధించిన టైటిల్ ప్రోమోను ఇదివరకే రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఓ సాధారణ మొగుడిలా ఇంట్లో అన్ని పనులు చేస్తూనే.. అండర్ కవర్ పోలీస్‌లా రౌడీలను చితక్కొట్టేశాడు విశాల్. అన్ని రకాల అంశాల్ని జోడించిన ఈ మూవీని ఫుల్ మాస్ కమర్షియల్ యాంగిల్‌లో సుందర్. సి ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్టుగా టైటిల్ ప్రోమోతో చెప్పకనే చెప్పేశారు. ఇక సుందర్. సి ఇప్పటి వరకు తీసిన 40కి పైగా చిత్రాలకు మాస్ ఆడియెన్స్‌లో ఉన్న క్రేజ్ గురించి అందరికీ తెలిసిందే. ఈ 'మొగుడు' మూవీని కూడా వాటికి ఏ మాత్రం తగ్గకుండా ఉండేట్టు ప్లాన్ చేసుకుంటున్నారు.

'మొగుడు' టీం ప్రస్తుతం ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. ఇక నెక్ట్స్ షెడ్యూల్‌ను కోల్‌కత్తా , గోవా , చెన్నై ల్లో ప్లాన్ చేశారు. ఈ మూవీకి హిప్‌హాప్ తమిళ సంగీతాన్ని అందిస్తున్నారు. రోడ్జర్ ఎడిటర్‌గా, గోపీ అమర్ నాథ్ కెమెరామెన్‌గా, గురు రాజ్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

నటీనటులు : విశాల్, తమన్నా, నవదీప్, సంపత్, అజయ్ ఘోష్, గరుడ రామ్, వీటీవీ గణేష్, యోగి బాబు తదితరులు

సాంకేతిక బృందం

బ్యానర్ : అవని సినిమాస్ ప్రై.లి., బెంజ్ మీడియా ప్రై.లి.

మ్యూజిక్ : హిప్ హాప్ తమిళ

డీఓపీ : గోపీ అమర్ నాథ్

ఎడిటర్ : రోడ్జర్

ఆర్ట్ : గురు రాజ్

కొరియోగ్రఫీ : బృందా

నిర్మాతలు : అరుణ్ కుమార్, ఖుష్బూ సుందర్

దర్శకుడు : సుందర్.సి

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నిశ్చితార్థం



హైదరాబాద్ : టాలీవుడ్‌లో వరుస పెళ్లిళ్లతో సందడి నెలకొంది. ఇటీవల విజయ్ దేవరకొండ, అల్లు శిరీష్ వంటి స్టార్ హీరోలు తమ బ్యాచిలర్ లైఫ్‌కు స్వస్తి పలకగా, తాజాగా ఆ జాబితాలోకి యువ హీరో బెల్లం కొండ సాయి శ్రీనివాస్ చేరారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో ఆయన నిశ్చితార్థ వేడుక అత్యంత సన్నిహితుల మధ్య ఘనంగా జరిగింది. శ్రీనివాస్ వివాహం చేసుకోబోయే అమ్మాయి పేరు కావ్య. ఆమె హైదరాబాద్‌కు చెందిన వారు. కాగా, సినిమా రంగానికి ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి. వీరిద్దరూ గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నారని, పెద్దల అంగీకారంతో ఇప్పుడు ఈ బంధాన్ని నిశ్చితార్థం ద్వారా అధికారికం చేశారని సమాచారం. ఈ వేడుకకు దర్శకుడు బోయపాటి శ్రీను, హీరోయిన్ సంయుక్త వంటి సినీ ప్రముఖులు హాజరై జంటను ఆశీర్వదించారు. నిర్మాత బెల్లంకొండ సురేష్ కుమారుడిగా 'అల్లుడు శీను'తో ఎంట్రీ ఇచ్చిన సాయి శ్రీనివాస్, ప్రస్తుతం కెరీర్ పరంగా కూడా బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న 'హైందవ', 'టైసన్ నాయుడు' చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. ఒకపక్క కెరీర్, మరోపక్క వ్యక్తిగత జీవితంలో కొత్త ప్రయాణం మొదలవుతుండటంతో అభిమానులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# వరల్డ్ ఛాంపియన్ భారత్...

## - టీ20 ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర..

## - న్యూజిలాండ్ పై అల్టిమేట్ విక్టరీ



- 2007, 2024 తర్వాత మూడోసారి టీ20 ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత్
- పొట్టి కప్‌ను డిఫెండ్ చేసుకున్న తొలి జట్టుగా టీమిండియా ప్రపంచ రికార్డు
- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘన విజయం
- బ్యాటింగ్‌లో సంజూ శాంసన్ (89), బౌలింగ్‌లో బుమ్రా (4/15) అద్భుత ప్రదర్శన
- అహ్మదాబాద్ వేదికగా 255 పరుగుల భారీ స్కోరు నమోదు చేసిన భారత్

టీ20 ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా మరోసారి విశ్వరూపం చూపించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన తుది పోరులో న్యూజిలాండ్‌ను చిత్తుచేసి విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయంతో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. 2007, 2024 తర్వాత ఇది టీమిండియాకు మూడో టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. మూడు సార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలిజట్టుగా టీమిండియా రికార్డు నెలకొల్పింది. దాంతోపాటే, ఆతిథ్య జట్టు వరల్డ్ కప్ నెగ్గడం కూడా ఇదే తొలిసారి. అంతేకాదు, టీ20 ప్రపంచకప్ చరిత్రలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి, టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగా టీమిండియా రికార్డులకెక్కింది. సొంతగడ్డపై జరిగిన ఈ మెగా ఫైనల్లో భారత్ ఏకంగా 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది.

256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. భారత పేస్ దళపతి జస్ప్రీత్ బుమ్రా తన మ్యాజిక్ బౌలింగ్‌తో కివీస్ పతనాన్ని శాసించాడు. కేవలం 15 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్ (52), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (43) మాత్రమే పోరాడారు. వీరిద్దరూ మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. ముఖ్యంగా డారిల్ మిచెల్ (17), ఫిన్ అలెన్ (9), రచిన్ రవీంద్ర (1) వంటి స్టార్ ప్లేయర్లు విఫలమవడంతో కివీస్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో బుమ్రా 4, అక్షర్ పటేల్ 3 వికెట్లు పడగొట్టగా.. హార్దిక్, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ తలో వికెట్ దక్కించుకున్నారు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ కేవలం 7.1 ఓవర్లలోనే 98 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అభిషేక్ శర్మ 21 బంతుల్లోనే 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 52 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ (54)తో కలిసి సంజూ శాంసన్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా శాంసన్ కివీస్ బౌలర్లను ఊచకోత కోశాడు. 46 బంతుల్లో 5 ఫోర్లు, ఏకంగా 8 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. చివర్లో శివమ్ దూబే (26 నాటౌట్) ధాటిగా ఆడటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ డకౌట్ అయినా.. టీమిండియా సమిష్టి ప్రదర్శనతో మూడోసారి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.



# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి

## - ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి



**శింగనమల - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి కష్టజీవుల హక్కులను కాలరాస్తున్న కొత్త చట్టం వికసిత్ భారత్ ఫర్ రోజుగార్ ఆ జీవికా మిషన్ చట్టాన్ని రద్దు చేయాలి పని హక్కును కాపాడుకుందాం అని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పని కల్పించి ఆకలి చావులు వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. వామపక్ష పార్టీల కృషితోనే ఈ పథకం వచ్చింది ఆ స్థానంలో తెచ్చిన కొత్త చట్టం విబిజి రాంజీ ఉపాధి హామీ హక్కును దెబ్బతీసింది కేంద్రం తన బాధ్యతను 90% నుండి 60% వరకు తగ్గించుకొని రాష్ట్రాలపై భారం మోపడం వల్ల భూస్వాములు పెత్తనం పెరిగి తిరిగి వలసలు ఆత్మహత్యలు గ్రామీణ నిరుద్యోగం పెంచుతుంది కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 71 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు అత్యధిక మంది కూలీలు పేద రైతులు ప్రయోజనం కలిగి చట్టంలో సమాన పనికి సమాన వేతనం అమలవుతున్న ఏకైక చట్టం .స్వతంత్రం వచ్చిన 58 సంవత్సరాల తర్వాత పని హక్కు కల్పించిన ఈ చట్టం మన జిల్లా నార్పల మండలం బండ్లపల్లిలో ఫిబ్రవరి 2006 సంవత్సరంలో ప్రారంభించిన ఈ చట్టం ఈ 20 సంవత్సరాల కాలంలో పేదల భూములు అభివృద్ధికి గ్రామాల మౌలిక సదుపాయాలకు ఎంతో ఉపయోగపడిన ఈ చట్టం వల్ల మన జిల్లాలో ఈ పథకం 19.06 దళితులు 3.65 గిరిజనులు అనగా22 శాతం మంది అట్టడుగు వర్గాల పేదలు మిగిలిన వారు వెనుకబడిన కులాల వారు మైనార్టీలు అగ్రకులాలకు చెందిన గ్రామీణ పేదలకు ప్రజలకు మన జిల్లా అభివృద్ధికి తీవ్ర నష్టం కలిగించింది. ఈ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతన చట్టాన్ని రద్దు చేయాలనుకోరుతూ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోని కొనసాగిస్తూ సంవత్సరంలో 200 రోజులు పరిధినాలను కల్పించాలని రోజుకో 600 రూపాయలు కూలి ఇవ్వాలని చేసిన 15 రోజుల లోపల కూలీల ఖాతాలోకి బిల్లు వెంటనే చెల్లించాలని పెండింగ్ బిల్లులు వెంటనే కూలీల ఖాతాకి జమ చేయాలని కోరారు. కొత్తగా తీసుకొచ్చిన చట్టాన్ని దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కూలీల పట్ల సానుకూలంగా ఆలోచించి పాత పద్ధతిలోని కూలీలను అన్ని విధాల ఆదుకోవాలని గ్రామాల్లో వలసలు పోకుండా కూలీలకు పనులు పెట్టాలని కోరుతూ. రేపు మండల మహాసభ కల్లమడి గ్రామంలో జరిగే కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు కార్మికులు నిరుద్యోగులు రైతులు ప్రజలందరూ కలిసి ఈ మా సభను విజయవంతం చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సూర్య ప్రకాష్ ,కుల్లాయి స్వామి, నాగేంద్ర,ఆంజనేయులు,ఎర్రి స్వామి,వెంకటేశులు,పెద్దక్క, లక్ష్మీనారాయణ, మేకల పెద్దన్న తులసి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, లక్ష్మీపతి, చంద్రశేఖర్, ఆదెన్న, శ్రీనివాసులు, హరిదాసు, నాగరాజు, కుల్లాయి స్వామి, కుళ్ళయప్ప, ఆంజనేయులు, ధనఆంజనేయులు, ఈ మహాసభలో దాదాపుగా 50 మంది దాకా పాల్గొనడం జరిగింది.

## పులివెందులపై చిత్తశుద్ధిని చాటుకున్న వైఎస్ కుటుంబం

### - రెండు కోట్ల ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**పులివెందుల - సూర్య వాస్తవం :** దాదాపు 2 కోట్ల ఎంపీ నిధులు కేటాయించి పులివెందులపై చిత్తశుద్ధిని చాటుకున్న వైఎస్ కుటుంబం అని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి వైసిపి నాయకులు పేర్కొన్నారు.పులివెందుల మున్సిపాలిటీ యర్రగుడి పల్లి సిమెంట్ రోడ్డు కు మరో 50 లక్షల ఎంపీ నిధులు వైఎస్ జగన్, ఎంపీ అవినాష్ రెడ్డి మంజూరు చేశారు. ఆదివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక యర్రగుడి పల్లి లో సిసీ రోడ్డు నిర్మాణానికి మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి,వైసిపి నాయకులు కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఈ రోడ్డు నిర్మాణం కోసం టెండర్ లు పిలువగా అనివార్య కారణాల వలన కూటమి ప్రభుత్వం ఏర్పాటు తో పాడా నిర్వీర్యం కావడం ఎన్నో మార్లు అధికారులు సంబంధిత మంత్రుల వద్ద కు వెళ్లిన లాభం లేకపోవడం తో వైఎస్ మనోహర్ రెడ్డి,మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ ఆధ్వర్యం లో కౌన్సిలర్ లు ఎంపి అవినాశ్ రెడ్డి కి జగన్ మోహన్ రెడ్డి కి విన్నవించుకోగా పట్టణం లోని భాకరా పురం, న్యాక్ బిల్డింగ్ సమీపంలో వున్న వైఎస్సార్ కాలనీ, యర్రగుడిపల్లి రోడ్లకు దాదాపు 2 కోట్ల ఎంపీ నిధులు కేటాయించడం జరిగింది. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని వైఎస్ మనోహర్ రెడ్డి మునిసిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర ఛైర్మెన్ రసూల్, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ లు కోడి రమణ, పురుషోత్తం, రాష్ట్ర నాయకులు చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, వైసిపి నేతలు రమణా రెడ్డి ,కృష్ణ మూర్తి సూరి , కనక, సమేవుల్లా, ప్రకాశం, యర్రగుడిపల్లి నాయకులు కార్యకర్తలు , వార్డు ప్రజలు కాంట్రాక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి పాల్గొన్నారు

## నూతన వధూవరులు హరిణి, ఎర్రిస్వామి వివాహంలో పాల్గొన్న వెంకట శివుడుయాదదవ్




**పామిడి - సూర్య వాస్తవం :** మండలంలోని కాలాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గొంగటి నారాయణ స్వామి కూతురు వివాహం స్థానిక ఎద్దులపల్లి రోడ్డులోని రహీమత్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన వివాహంలో రాష్ట్ర కార్మిక సంక్షేమశాఖ అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ పాల్గొని నూతన వధూ వరులైన హరిణి,ఎర్రిస్వామిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పెరమసాని. రామాంజనేయులు, రంగస్వామి, ఆనంద్, వెంకటేష్, నం˘సింహుడు, రాజేష్ నాయక్, పూంజ.నాగరాజు, నాగేష్, పూజారిలక్ష్మీదేవి, అంజి నాయక్ కుమారస్వామి, శర్మాస్, తదితర నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## హైవేపై నిలిచిన లారీకి బైక్ ఢీ.. ఇద్దరి మృతి



**పెళ్లకూరు- సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పరిధిలోని నాయుడుపేట--పూతలపట్టు జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై బ్రేక్‌డౌన్‌తో నిలిచిపోయిన లారీని బైక్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు మైసూరు నుంచి విజయవాడకు కూల్‌డ్రింక్స్ లోడుతో వెళ్తున్న లారీ మార్గమధ్యలో పెళ్లకూరు సమీపంలోని కొత్తూరు వద్ద అకస్మాత్తుగా బ్రేక్‌డౌన్ అయి రహదారిపై నిలిచిపోయింది. అదే సమయంలో ఆ మార్గంలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు నిలిచిన లారీని గుర్తించకపోవడంతో వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బోడెద్దుల భరత్ (29) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మణికుమార్‌ను 108 అంబులెన్స్ ద్వారా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అతడు కూడా మృతి చెందాడు. సమాచారం అందుకున్న హైవే మొబైల్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సేఫ్టీ కోన్లు ఏర్పాటు చేశారు. అనంతరం పెళ్లకూరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ ఆదిలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సృష్టికి మూలాధారం మహిళ



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** సృష్టికి మూలాధారం మహిళలని ప్రజా చైతన్య సేవా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గడికోట చెన్నారెడ్డి పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం లక్కిరెడ్డిపల్లి ఎస్సై గోల్కొండ శోభను తన ప్రాజెక్టు సిబ్బందితో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు మరియు సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ఉందని ఆయన కొనియాడారు. మహిళలో ఎంతో మంది ఎస్పీలు డిఎస్పీలు ఐఏఎస్లు ఐపీఎస్లు ఎస్సైలుగా సమాజ సేవ చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రాజెక్టు తరుపున ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలు చేపడుతున్నామని ఈ సంస్థలలో ఎక్కువ మహిళలే పాల్గొని మహిళలకు అవగాహన నిర్వహిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జగన్మోహన్రావు హరి సుబ్బారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## కాటమరాయుడి సేవలో దేవళం శీనా బ్రదర్స్

### - శీన అన్నదమ్ములను అభినందించిన జిల్లా ఎస్పీ






**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం :** కదిరి పట్టణం శివాలయం ప్రాంతానికి చెందిన దేవళం శీన ఇతని అన్న నరసింహులు ఇద్దరు ప్రతి సంవత్సరం కదిరి పట్టణంలో జరిగే కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ముందుంటారు. కదిరి తిరునాళ్ళు వస్తున్నాయని తెలియగానే వీళ్ళ దృష్టి ఎంత ప్రధానంగా తేరుపైనే ఉంటుంది. శ్రీవారి బ్రహ్మ రథోత్సవం(తేరు)రోజు ఖాద్రీ నరసింహస్వామి ఆలయ తిరువీధులలో తేరు పైనుంచి భక్తులకు దర్శనమిస్తారు. అందువల్ల తేరు రథచక్రాలు సరిగా ఉన్నాయా లేదా అని ప్రతి సంవత్సరం వాటిని చూసి మరమ్మత్తులు చేయడం జరుగుతుంది. అందులో భాగంగానే గత నాలుగు రోజుల నుంచి శ్రీనివాసులు నరసింహులు అని ఇద్దరు అన్నదమ్ములు మరి కొంతమంది సహాయంతో తేరు రథచక్రాలను మరమ్మతులు చేస్తున్నారు అంతేకాకుండా బ్రహ్మ రథోత్సవం తేరు జరిగే రోజు ప్రారంభం నుండి ఆఖరి వరకు రథచక్రాలకు తెడ్లు వేస్తూ నరసింహస్వామి సేవలో కొనసాగుతూ ఉంటారు అందువల్ల తాజాగా శనివారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆలయ ఉప కమిషనర్, కార్య నిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో రథచక్రాలను పరిశీలించారు ఆ సమయంలో ఎస్పీ రథచక్రాలకు సంబంధించిన మరమ్మత్తు వివరాలను అడిగినప్పుడు అధికారులు అక్కడే ఉన్న శ్రీనివాసులు నరసింహులు అన్నదమ్ములు ఇద్దరినీ ఎస్పీకి పరిచయం చేశారు ప్రధానంగా శ్రీనివాసులు గురించి చెప్పడంతో ఎస్పీ అతనిని అభినందించారు రథోత్సవం విజయవంతం కావడానికి మీరు కృషి చేయాలని భుజం తట్టి అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం మంచిదని వారిని అభినందించారు.

## వైసీపీ మహిళలను సన్మానించిన రామ్ కుమార్ రెడ్డి

### - నేదురుమల్లి నివాసంలో మహిళ దినోత్సవం

**వెంకటగిరి- సూర్య వాస్తవం :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళ శ్రేణులను ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా నేదురమల్లి జనార్దన్ రెడ్డి భవన్ లో జరిగిన మహిళ దినోత్సవం లో మహిళా శ్రేణులకు సాదర స్వాగతం పలికి వారిచే కేక్ కటింగ్ అనంతరం మహిళలకు సన్మానం చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, మానవ సమాజం, కుటుంబం, ప్రగతి, మాతృత్వం అన్నిటికీ మహిళలు ప్రథమ స్థానంలో ఉంటారన్నారు, పురుషులకంటే స్త్రీలు తక్కువ కాదని అందరూ సమానమన్నారు. ఒకనాడు మానవ సమాజంలో మాతృస్వామ్య వ్యవస్థ ఉండేదని నేడు పితృస్వామ్య వ్యవస్థ ఉన్న కుటుంబ వ్యవస్థ ఉన్నదంటే అందుకు స్త్రీలు కారణమన్నారు. మహిళలు చదువుతోపాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. నేదురుమల్లి సన్మానించిన వారిలో వెంకటగిరి నియోజకవర్గ పరిశీల కురాలు కోడూరు కల్పలత, నియోజకవర్గ వైకాపా మహిళా విభాగం రామ తులసి, కౌన్సిలర్ ధనియాలు రాధమ్మ, రాజేశ్వరి తదితర మహిళ ప్రతినిధులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజవర్గ వైకాపా ముఖ్యులు పాల్గొన్నారు.





## దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ

### - నిస్వార్థ ప్రజాసేవకుడు సాంబశివారెడ్డి



**పులివెందుల అర్బన్ - సూర్య వాస్తవం :** కొమ్మా సాంబశివరెడ్డి ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని వారికుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమంలో కొమ్మా కుటుంబ సభ్యులు సాంబశివరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం 30 మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.లి ఈసందర్భంగా కొమ్మా చిన్నపరెడ్డి, వారి కుమారుల సేవాస్ఫూర్తిని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కొమ్మా చిన్నపరెడ్డి కుమారులు సాయిభూషణ్ రెడ్డి, కోడలు హరిప్రియ, సాయిప్రతాప్ రెడ్డి, మార్తల ఈశ్వరరెడ్డి, వికలాంగుల సంఘం అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులుగా మల్లెల శ్రీనివాసుల నియామకం



**శింగనమల - సూర్య వాస్తవం :** అనంతపురం భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా మల్లెల శ్రీనివాసులుని ఆదివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శివతేజేశ్వర్ రెడ్డి ప్రకటించారు. పార్టీకి మీవంతు సహకారం అందించాలని మల్లెల శ్రీనివాసుని కోరారు. తన మీద నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అభివృద్ధికి నావంతు కృషిచేస్తానని అని అన్నారు. ఈ అవకాశం నాకు కల్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనుకొండ్ల రాజేష్కి, రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షులు తోట సూరి ప్రకాష్ రెడ్డికి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శివతేజేశ్వర్ రెడ్డికి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలియజేశారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# సమానత్వం ఇంటి నుంచే మొదలవ్వాలి

## - కేంద్ర సాహిత్య అకాడమీ కన్వీనర్ మృణాళిని




**అనంతపురం- సూర్య వాస్తవం :** స్వేచ్ఛ సమానత్వం హక్కులను చాటుతూ అనంత మహిళా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం లలితకళాపరిషత్‌లో అనంత మహిళ నేత, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పి.ప్రసూన అధ్యక్షతన మహిళా సభ నిర్వహించారు. తొలుత కృష్ణ కళామందిరం నుంచి లలిత కళా పరిషత్ వరకు భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు.విద్యార్థినిలు బాల్య వివాహాలు జరిగే నష్టాలను తెలియజేస్తూ చైతన్యం పెంపొదించేలా ప్రదర్శనలు చేశారు.అనంతరం నిర్వహించిన సభకు కేంద్ర సాహిత్య అకాడమి తెలుగు సలహా మండలి కన్వీనర్ మృణాళిని ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆమెతో పాటు కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, అనంతపురంలోని ప్రభుత్వ సర్వజ నాసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత, లలిత కళా పరిషత్ అధ్యక్షురాలు పద్మజ, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు జయంతి, ఎస్ఎస్‌బిఎన్ కళాశాల కార్యదర్శి నిర్మలమ్మ, ప్రిన్సిపాల్ సరిత,రేడియో కేంద్రం అధికారి హారిక, గేట్స్ కళాశాల చైర్మన్ యుకె.పద్మ, రెడ్స్ భానుజ, ఐఎంఎ డాక్టర్ సుప్రజ, ఐద్వా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్యామల, చంద్రిక, కోశాధికారి అశ్విని, శ్రామిక మహిళా కన్వీనర్ ఎం.నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమి కన్వీనర్ మృణాళిని మాట్లాడుతూ.... మహిళా హక్కులు సమానత్వం కోసం నేటికి మాట్లాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సమానత్వం అనేది మన ఇంటి నుంచే ఆరంభం కావాలన్నారు.నాడు మహిళా సాధికారత కోసం స్త్రీ పురుషులు కలిసి పని చేసినందునే ఈ మాత్రం స్త్రీలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం,హక్కులు వచ్చాయని తెలిపారు. ఆడపిల్లలకు చైతన్యం తమకు ఏమి కావాలి ఏమి అవసరమో, తమ ద్వారా కుటుంబానికి సమాజానికి ఏమి అవసరమో అనే జ్ఞానం ఆడపిల్లలకు చిన్నప్పటి నుంచే రావాలన్నారు. ఆ చైతన్యాన్ని తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు చైతన్యం పెంపొందించాలన్నారు.50 ఏళ్ల పైబడిన వాళ్లు సాంప్రదాయం,ఆధునికత రెండింటి మధ్య కొట్టుమిట్టాడుతూ పోరాడి హక్కులు సాధించుకున్నామని, ఈ కాలం నాటి ఆడపిల్లలకు ఆ అవసరం లేదన్నారు.నేటి ఆడపిల్లలకు పోరాటాలు చేయకుండానే కనీస స్వేచ్ఛ హక్కులు వచ్చాయన్నది తెలుసు అన్నారు.హక్కులను దేనికి ఉపయోగిస్తున్నారో అన్నది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రపంచమంతా తమ అరచేతి సెల్‌ఫోన్‌లోనే తెలుసుకుంటున్నారని వాటి నుంచి మంచిని మాత్రమే స్వీకరించాలన్నారు.ఆడ మగ సమానం అనే సంస్కృతి మన ఇంటి నుంచే అలవాటు కావాలన్నారు.ఈ కాలం పిల్లలను చూస్తే భయం జాలి కలుగుతోందన్నారు.ప్రలోభాలు మన చుట్టు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.చిన్న వయసులోనే మానసిక అనారోగ్యానికి గురవుతున్నారని, ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని తెలిపారు.ఆడపిల్ల ఆలోచన రావాలన్నారు. ఆడపిల్లలు హక్కులను ధైర్యాన్ని తాము తమ కుటుంబానికి సమాజానికి వ్యక్తిత్వానికి పనికొచ్చే హక్కుల కోసం పోరాడాలన్నారు. చిన్న పనైనా చేసుకుని జీవించేందుకు చదివించాలనే హక్కులపై పోరాడాలన్నారు. నిజమైన వ్యక్తిత్వానికి సంబంధించిన ఆ హక్కుల విలువలు పిల్లలకు చెప్పాలన్నారు. ఉపాధ్యాయులు కూడా చదువుతో పాటు వ్యక్తిత్వ నిర్మాణమే చిట్టచివరి ఫలితం అనే జ్ఞానాన్ని పెంపొందించాలన్నారు.ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి ఆధారం మహిళలే అన్నారు. సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న మహిళా శక్తి, సమనం, ప్రేమ, త్యాగం అపూర్వమైందన్నారు. అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత మాట్లాడుతూ.. మహిళలు సాధించిన విజయాలను గుర్తు చేసుకోవడానికి సమాజంలో వారికి సమాన గౌరవం హక్కులు దక్కాలని పోరాడేందుకు ఈ రోజు ఒక వేదిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిలుస్తోందన్నారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ నేడు మహిళలు పడుతున్న కష్టాలు గుర్తించడంతో పాటు మహిళలపై జరుగుతున్న దాడులు వివక్షతను అరికట్టడం ఆస్తిలో వాటా చదువుకునే స్వేచ్ఛా నిర్ణయాలు తీసుకునే అధికారం అందరికి సమాన అవకాశాలు కల్పించాలనే విషయాలను గుర్తు చేసుకోవడం అభినందనీయం అన్నారు. ఐక్యరాజ్య సమితి ఈ ఏడాది గివ్ టు గెయిన్ అనే థీమ్‌తో అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. లలితకళాపరిషత్ అధ్యక్షురాలు పద్మజ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి మాట్లాడుతూ ఆడదానికి ఆడదే శత్రువు అనే అభిప్రాయం తప్పిదం అన్నారు. మహిళలు బాగుండాలని స్త్రీలు, పరుషులు కలిసి చేసిన పోరాట ఫలితంగా నేడు మహిళలు హక్కులు పొందగలుతున్నారని, వీటిని మరింత స్ఫూర్తిదాయకంగా తర్వాతి తరాలకు అందించాలన్నారు.డాక్టర్ హేమలత మాట్లాడుతూ 24 సంఘాలు సంయుక్తంగా అనంత మహిళ వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం బాల్య వివాహాలు చేసుకుని ఆదర్శంగా నిలిచిన 11 మంది మహిళలకు వస్త్రాలతో సత్కరించారు. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎం.రవి శంకర్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున రూ.11 వేలు నగదును అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సంధ్యామృతి శిష్యబృందం, ఇతర విద్యార్థినిల కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కెఎస్ఎన్ కళాశాల అధ్యాపకురాలు డా.ఎం.ధనలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు నాయకులు తిరుపాల్,ప్రసాద్ రెడ్డి, రామిరెడ్డి రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నిర్మల , అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రమాదేవి,

కోశాధికారి కాత్యాయని, ఎస్ఎఫ్ఐ రజిత, పరమేష్, ఐద్వా నాయకురాలు రామాంజినమ్మ, మున్సిపాల్ కార్మికురాలు లక్ష్మినరసమ్మ, ఇన్నర్‌వీల్ లక్ష్మి, ఆసపత్రి సెక్యూరిటి గార్డ్ శోభా, న్యాయవాది శ్రీలత, నాగరత్న, ఆశా సుజాత, ఆటో యూనియన్ స్వాతి, మున్సిపాల్ కార్మికురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**- రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు**
**- జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సెలింగ్**




**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని పోలీసు హెచ్చ రించారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు స్టేషన్ పరిమితులలో పోలీసులు రౌడీషీటర్లను పిలిపించి, సమాజంలో శాంతి--భద్రత కోసం సక్రమ ప్రవర్తన ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు. కౌన్సెలింగ్‌లో పాల్గొన్న అధికారులు రౌడీ షీటర్లను హెచ్చరిస్తూ భవిష్యత్తులో ఎలాంటి అక్రమ, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్యాంగ్ యాక్టివిటీలు, మద్యం -మత్తు పదార్థాల దుర్వినియోగం, దౌర్జన్యాలు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించు కునేలా సానుకూల దిశగా సాగాలని అధికారులు ప్రోత్సహిస్తూ సూచనలు చేశారు.

# ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రికి సెలవా?

**- సిబ్బంది లేక వేలవేల పోతున్న దృశ్యం**
**- 10.30 ఐన డాక్టర్.సిబ్బంది నిల్**
**- జిల్లా అధికారులు పట్టించుకోవాలి**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** కడప జిల్లా వీరబల్లి మండలం వీరబల్లిలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆదివారం సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఆదివారం ప్రభుత్వ వైద్యశాలకు సెలవా అని అక్కడే ప్రాంతం ప్రజలు పెదవి విరుస్తున్నారు. వైద్యశాలలో రోజు ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఆదివారం రోజు కనీసం ఒక వైద్యులు కూడా లేకపోవడం వారికి తోడు సిబ్బంది కూడా ఎవరూ కనిపించకపోవడం అక్కడికి వచ్చి పోయే రోగులకు ఆశ్చర్యమైనది. ఆదివారం కనీసం ఒక డాక్టరు, కాస్త సిబ్బంది ఉండవచ్చు కదా లేదా సెలవు అయితే హాస్పిటల్ మూసుకొని పోవచ్చు కదా అంటూ పలువురు పలు విధాలుగా ఆరోపిస్తున్నారు. వీరబల్లి మండలం అన్నమయ్య జిల్లా లో కలిసి ఉన్నప్పుడు జిల్లాకు దగ్గరగా ఉండడంతో డిఎంహెచ్వో వచ్చిపోయే వారిని ప్రస్తుతం వీరబల్లి మండలం కడప జిల్లాలోకి ఉండడం వలన జిల్లా అధికారులు దూరం నుంచి రాలేక పోవడంతో అక్కడ సిబ్బంది ఇష్టారాజ్యంగా తయారయ్యిందని పలువురు అనుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సిబ్బంది సకాలంలో ఉండేల తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు

# జనసేన సభ్యత్వంపై అవగాహన





**ఉరవకొండ - సూర్య వాస్తవం :** బెళుగుప్ప మండలం నరసాపురం మరియు బ్రాహ్మణపల్లి గ్రామాలలో గ్రామస్తులకు జనసేన సభ్యత్వ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నరసాపుర సభ్యత్వ అవగాహన గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల నాయ కులు విరూపాక్షి, ఉమేష్ మరియు కావేరప్ప మురళి మోహన్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, గ్రామాలలో వేస్తున్న పంచాయతీ రోడ్లు, త్రాగునీరు వసతి గ్రామస్తులకు వివరించారు. అలాగే సభ్యత్వం ద్వారా కలిగే ప్రయోజనాలు మరియు ఇన్సూరెన్స్ ద్వారా కలిగే బీమా ప్రయోజనాల గురించి వివరించి సభ్యత్వాలు చేయడం జరిగింది. తుది గడువు 10వ తేదీన ఉన్నందున ప్రతి జనసైనికుడు వీర మహి ళలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అలాగే వీర మహిళలకు అక్కాచెల్లెళ్లకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసాపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మహిళా సాధికారతకు

# కూటమి ప్రభుత్వమే నిలువుటద్దం

- మహిళలను ఆర్థికంగా, రాజకీయంగా శక్తివంతులుగా తీర్చిదిద్దాలి
- మహిళంటే సమాజానికి ఒక మూలస్తంభం
- మహిళలను గౌరవించడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం
- మహిళా సదస్సులో బీటెక్ రవి
- పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం :** మహిళల అభ్యున్నతి, సాధికారతకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మహిళా సదస్సులో బీటెక్ రవి మరియు పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆడబిడ్డ లందరికీ ఆయన మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సభను ఉద్దేశించి బీటెక్ రవి మాట్లాడుతూ 2029 నాటికి చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేసి,పాలనలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. గతంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి వారి ఆత్మగౌరవాన్ని పెంచగా,నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా,రాజకీయంగా శక్తివంతులుగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ మరియు తల్లికి వందనం పథకాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన వివరించారు.పులివెందుల నియోజకవర్గంలోని 41 వేల మంది డ్వాక్రా సోదరీమణుల కోసం ఉన్నతి పథకం ద్వారా ఈ ఏడాది ?278 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. మహిళల రక్షణపై రాజీ పడే ప్రసక్తే లేదని,ఆడబిడ్డల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిపై పోలీసు యంత్రాంగం ద్వారా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సొంత చెల్లెళ్లను దూరం చేసుకునే సంస్కృతి మనది కాదని,మహిళలను గౌరవించడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ మహిళ అంటే కేవలం ఒక కుటుంబానికే పరిమితం కాదని,సమాజానికి ఒక మూలస్తంభం లాంటిదని కొనియాడారు.నేటి కాలంలో మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా,ఇంటి పనులు,పిల్లల బాధ్యతలు మరియు కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూనే, అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభను చాటుతున్నారని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథ రెడ్డి, ఏపీ స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా,బిజెపి రాష్ట్ర కార్యదర్శి వంగల శశి భూషణ్ రెడ్డి,మడకశిర తెదేపా ఇంచార్జి పేర్ల పార్థసారథి రెడ్డి,నల్లగారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు తమ ప్రతిభతో సమాజాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు,భారీ సంఖ్యలో డ్వాక్రా మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

